ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 04, ఆగస్టు 2024 16 పేజీలు


# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

**రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలి**

**పెండింగ్‌లో ఉన్న 20లక్షల దరఖాస్తులను పరిష్కరించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




16వ పేజీలో...

ఖమ్మం, ఆగస్టు 3, ప్రభాతవార్త:
రాష్ట్రంలో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇందన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టర్ నుంచి

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తాం



9వ పేజీలో...

**మాది రైతు పక్షపాత ప్రభుత్వం**

**ధరణి బాధలు తొలగిస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ...!



8వ పేజీలో...

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరణకు శ్రీకారం**

**పనులు వేగంగా పూర్తి చేయాలని**

**మంత్రి తుమ్మల ఆదేశం**










# శ్రావణమాస ఆరంభం..శుభకార్యాలకు స్వాగతం

**-నేటితో ముగియనున్న ఆషాఢ మూడాలు**
**-రేపటి నుంచి శ్రావణమాస శుభముహూర్తాలు**
**-మూడునెలలుగా నిలిచిన శుభకార్యాలు**
**-పూజలు, వ్రతాలు, పండుగలతో సందడిగా మారనున్న శ్రావణం**



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
శ్రావణ మాసం అంటేనే పూజలు..వ్రతాలు..పెళ్లిల్లతో సందడి వాతావరణం నెలకొంటొంది..ఆషాడంతో గడిచిన మూడు మాసాలుగా శుభకార్యాలకు ప్రజలు దూరమయ్యారనే చెప్పొచ్చు..గడిచిన మూడు నెలలుగా ప్రజలంతా శ్రావణ మాసం ఆగమనం కోసం ఎదురు చూస్తున్నారు. ఆ శుభగడియలు సోమవారంతో ఆరంభం కానున్నాయి. శ్రావణ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు, వ్రతాలను ఆరరిస్తూ ఉంటారు. ముఖ్యంగా శ్రావణ మాసంలో వచ్చే రెండవ శనివారం 16వ తేదీన శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మిదేవికి ఎంతో నిష్టతో పూజలను నిర్వహిస్తారు. ఈ మాసంలో వచ్చే సోమవారం రోజున శివుడికి, శనివారం విష్ణువును పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయని ప్రజల నమ్మకం. అనాధిగా వస్తున్న శ్రావణ మాసం ఎంతో ప్రత్యేకమనే చెప్పొచ్చు. శ్రావణ మాసంకు స్వాగతం పలికేందుకు ఇప్పటికే గృహిణీలు తమ గృహాలను శుద్ధి చేయడం మొదలెపెట్టారు. ఆలయాలు సైతం పూజలు, వ్రతాలతో ఆలయాలు కిటకిటలాడనున్నాయి. ఇక మూడు ముళ్ల బందంతో ఏకమయ్యేందుకు నూతన వధూవరులు వేచి చూస్తున్నారు. ఇప్పటికే ముహుర్తాలను సైతం పెట్టుకుని పెళ్లి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇక నూతన గృహాలకు శంకుస్థాపనలు, గృహప్రవేశాలకు ముహుర్తాలను ఖరారు చేసుకున్నారు.

### ఆగష్టులోనే అన్ని ముహుర్తాలు..పండుగలు

శ్రావణ మాసం సెప్టెంబర్ 3వ తేదీతో ముగుస్తున్నప్పటికీ సెప్టెంబర్ 2న అమావాస్య ఉండటంతో ఆగష్టులోపే శుభముహుర్తాలు ఉన్నాయని పూజారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8, 9, 10, 11, 15, 17, 18, 22, 23, 24, 28, 30 తేదీలో వివాహానికి శుభముహుర్తాలుగా ఉన్నాయి. ఇక పండుగల విషయానికొస్తే 8వ తేదీన నాగుల చవితి, 9న నాగుల పంచిమి, 16న వరలక్ష్మి వ్రతం, 19న రాఖీ, 27న కృష్ణాష్టమి పండుగలతో ప్రజలు సంతోషంగా గడపనన్నారు.

### ఆర్థికంగా కోలుకోనున్న వ్యాపారులు

మూడు నెలలు మూడంతో శుభకార్యాలపై ఆధారపడి జీవించే వృత్తి దారులు, వ్యాపారులు ఆర్థికంగా చతికిల పడ్డారనే చెప్పొచ్చు. ముఖ్యంగా శుభకార్యాలపైనే ఆధారపడి జీవించే డెకరేటర్స్, ప్రింటింగ్ ప్రెస్‌లు, ఫోటోగ్రాఫర్లు, టెంట్ హౌస్‌లు, వస్త్ర, బంగారు వ్యాపారులు, పూల వ్యాపారులు, శుభకార్యాలను ముందుండి నడిపే పూజారులు, వంట, క్యాటరింగ్, బ్యాండ్, డీజే సౌండ్స్ నిర్వాహకులు శ్రావణ మాసంలో ఆర్థికంగా కోలుకోనున్నారు. ఏది ఏమైనా మూడునెలలుగా వేచి చూస్తున్న శ్రావణ మాస శోభ ఆదివారంతో ముగియనుండటంతో సోమవారం కోసం సందడి చేసేందుకు సిద్దమవుతున్నారు ప్రజలు.



# సున్నం రాజయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**-మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య వర్ధంతి సందర్భంగా ఘననివాళులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు సున్నం రాజయ్య స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 4వ వర్ధంతి సభ శనివారం ములకపాడు గ్రామం వద్ద సీపీయం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో నాలుగు సార్లు సీపీయం పార్టీ తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా మూడు సార్లు విజయం సాధించి మచ్చలేని పరిపాలన చేసి ప్రజాసమస్యలే పరిష్కారం దిశగా నడిపించిన మహానాయకుడు సున్నం రాజయ్య అని, భవిష్యత్తులో సున్నం రాజయ్య స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, మహ్మద్‌భేగ్, పాకా కృష్ణ, కొమురం చంటి, పెనుబల్లి సీతమ్మ, అల్లాడి వెంకటేశ్వర్లు, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గట్టాయిగూడెం రహదారిపై ఏంటీ వివక్ష?





**- ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం**
**- గత 15 సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్న వార్డు ప్రజలు**
**- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది**
**- తక్షణమే రోడునడ పనులు చేపట్టాలని కోరుతున్న ప్రజలు**

పాల్వంచ టౌన్, ఆగస్టు 3 – ప్రభాతవార్త:
పాల్వంచ మున్సిపాలిటీలో ఉన్న వార్డులో అదే పెద్ద వార్డు... ఆ రహదారిపై ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళనలకు గురవుతూ ప్రత్యామ్నాయ రహదారిని వెతుక్కోవాలినసందే. ఆటో వాళ్లు అటు వైపు రావాలంటే వామ్మో మేము రాము మొర్రో అని పారిపోతునర్నారు. గత 15 సంవత్సరాలుగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు, ప్రస్తుత ఎమ్మెల్యేకు స్వయంగా కలిసి రోడ్డు పరిస్థితిని విన్నవించుకన్నా ఫలితం శూన్యం. ఇంత పెద్ద చెత్త చరిత్ర ఉన్న వార్డు ఎంటా.? అని ఆలోచిస్తున్నారా.? ఇదిగో చూడండి... అదే పాల్వంచ మున్సిపాలిటీలోని ఏడో వార్డులో ఉన్న గట్టాయిగూడెం రోడ్డు దుస్థితి. పాల్వంచ పట్టణం రెండవ గ్రేడ్ మున్సిపాలిటీగా కొనసాగుతూ 24 వార్డుల్లో పలు సమస్యలతో కూనరిల్లుతోంది. అందులో గట్టాయిగూడెం వార్డు, సీతారామా పట్నం, గొల్లగూడెం, చౌరసానత, కేవీఆర్ రైస్ మిల్లు దగ్గర నుంచి వేణుగోపాల్ రాజు, సుంక రాములు ఇంటి ముందు ఉన్న రోడ్డు పరిస్థితి చూస్తుంటే భయమేస్తోంది. రోడ్డు ప్రారంభం నుంచి చివరి వరకు గుంతలు ఏర్పడి వర్షపు నీళ్ల నిల్వ ఉండటం, రాత్రిళ్లు వీధి దీపాలు లేకపోవడం వల్ల రోడ్డుపై ప్రయాణించే ప్రజలు కింద పడి హాస్పిటల్ పాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అస్తవ్యసనతమైన రహదారి అందులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం రోడ్డుపై నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు చేరి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, జ్వరాలతో మరణించిన వారు ఉన్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మీరు గమనించవచ్చు. ఈ సమస్యల నుంచి గట్టెక్కాలంటే తక్షణమే రహదారి నిర్మించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని స్థానికులు మీడియా ముందు వాపోయారు. ఇకనైనా గట్టాయిగూడెం రహదారి సమస్య తీరుతుందని వార్డు ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.



# రాష్ట్రంలో మధిరను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**- నియోజకవర్గ అభివృద్దే తన ముందున్న లక్ష్యం**
**- రు.9కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**
**- విద్యుత్ ఉపకేంద్రం లాంచనంగా ప్రారంభం**
**- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

ముదిగొండ ఆగస్టు 3, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శనివారం రాత్రి ముదిగొండ మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే తన ముందున్న లక్ష్యం అని పునరుద్ఘాటించారు. ముదిగొండ మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా ముందుంచుతానని ప్రజలకు కనీస అవసరాలు తీర్చడమే తన కర్తవ్యమన్నారు. మండల పరిధిలోని కమలాపురంలో రు.4కోట్ల 65 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి బిటి రహదారుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కమలాపురం యస్‌సి కాలనీ నుంచి జిల్లేడుగడ్డ వరకు రు. 2 కోట్ల 25 లక్షలతో బిటి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అక్కడనుండి బయలుదేరి కమలాపురం చేరుకొని ఈ గ్రామంలో కూడా రు. 5 కోట్లతో నిర్మిస్తున్న బిటి రోడ్డు కు శిలాఫలకం వేశారు. కమలాపురం నుంచి అయ్యగారి పల్లె వరకు రు.2 కోట్లు, కమలాపురం నుంచి అమ్మపేట, వెలిగొండ, వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు రు. 3 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. అపంతరం మల్లన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 132/33 కెవి ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రికి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బాణాసంచా పేలుస్తూ పూలవర్షం కురిపించారు. భట్టివిక్రమార్క పై తమ అభిమానాన్ని చాటుకుంటూ దారి పొడవునా గ్రామస్తులు బారులు తీరు తోడ్కొని వెళ్ళారు. నిలువెత్తు గజమాలతో స్వాగతించి అడుగడుగునా నిరాజనాలు పలికారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ మధుసూధన్ నాయక్, విద్యుత్ శాఖ యస్‌సి ఎ.సురేందర్, జడ్‌పిటిసి పసుపులేటి దుర్గా వెంకట్. తాహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, మండల, జిల్లా నాయకులు వల్లూరి భద్రారెడ్డి, పుల్లారెడ్డి, రమేష్‌బాబు, ఆవుల పెద్దఅప్పిరెడ్డి, ధర్మానాయక్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర కేజీల గంజాయి పట్టివేత

### -ఎస్ఐ,సిబ్బందిని అభినందించిన సిఐ

మధిర,ఆగస్టు3(ప్రభాతవార్త

ద్విచక్రవాహనంలో తరలిస్తున్న రెండున్నర కిలోల గంజాయిని మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య నేతృత్వంలో సిబ్బంది శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబందించి మధిర సిఐ డి.మధు తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిధిలోని నందిగామనుండి మధిరకు గంజాయిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో తనిఖీలను నిర్వహిస్తున్న క్రమంలో హోండా ఆక్టివా ద్విచక్రవాహనంపై వస్తున్న మధిరపట్టణం యాదవబజార్‌కు చెందిన కళ్యాణపువంశీ(25), బాలికల ఉన్నతపాఠశాల ప్రాంతానికి చెందిన తమ్మిశెట్టికిరణ్(19) మండలపరిధిలోని బయ్యారం గ్రామానికి చెందిన రెంటపల్లి మహేష్ఆనంద్(20) అను ముగ్గురు యువకులను ఆపి తనిఖీలు చేయగా, వీరి వద్ద రెండు ప్యాకెట్లలో భద్రపరిచిన రెండున్నర కిలోల గంజాయిని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈమేరకు నిబంధనల మేరకు సంఘటనాస్థలంలో పంచనామా నిర్వహించి ముగ్గురు వ్యక్తులను, ద్విచక్రవాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసినట్లు సిఐ తెలిపారు. విచారణ నిర్వహించి నిందితులను శనివారం కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. గడిచిన నెలరోజుల కాలంగా మధిర సర్కిల్ పరిధిలో నిషేధిత మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకమైన టీంలను ఏర్పాటుచేసి తనిఖీలను ముమ్మరం చేయడం జరిగిందని సిఐ తెలిపారు.ఎవరైనా నిషేధిత మాదకద్రవ్యాలను వాడినట్లుగాని, అమ్మినట్లు గాని తెలిస్తే వారిపై మాదకద్రవ్యాల చట్టం తో పాటు పిడి యాక్ట్ కింద కేసులు నమోదుచేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ సంధ్య,సిబ్బందిని సిఐ అభినందించారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన చేయాలి

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భూపాలపల్లి కలెక్టరేట్ నుంచి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై కలెక్టర్‌లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతు ఎల్ఆర్ఎస్‌లో న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. దరఖాస్తుల స్క్రూట్నీని సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన సపోర్టు సిస్టంను అందిస్తామన్నారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వ భూమికి నష్టం కలుగకుండా, నీటి వనరులు, కాలువలు, చెరువులు అక్రమణలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సుమారు 20లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని మార్గదర్శకాలను అనుసరించి చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు ఎల్ఆర్ఎస్ కింద 25లక్షల70వేల 708 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832 దరఖాస్తులను స్క్రూట్నీ చేసి 60వేల213 దరఖాస్తులను ఆమోదించామన్నారు. పెండింగ్‌లో ఉన్న 20లక్షల దరఖాస్తుల స్క్రూట్నీనీ



ప్రారంభించాలన్నారు. నాలుగుదశల్లో ఎల్ఆర్ఎస్ స్క్రూట్నీ చేపట్టాలని దీనికి ప్రతిగ్రామానికి మున్సిపాలిటీకి రెవిన్యూ ఇన్సిపెక్టర్, నీటిపారదలశాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలను సమర్పించాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మాట్లాడుతు దరఖాస్తులను త్వరగా పరీక్షించడానికి బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ మంత్రిత్వశాఖల అధికారులను కలిసిన ఎమ్మెల్యే

### నియోజకవర్గ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గంలోని పలుశాఖలకు చెందిన పనులు పెండింగ్‌లో ఉన్న సమస్యల గురించి హైదరాబాదులోని బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన అధికారులను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ శనివారం మర్యాధపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాల్లో ఆర్ అండ్ బి, నీటి పారుదల, ఆరోగ్య, రవాణా శాఖలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వాటి పరిస్థితులను మరియు



నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సెక్రటరీట్‌లో పై మంత్రిత్వశాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ దిగువ తెలిపిన మంత్రిత్వశాఖల అధికారులైన ఆర్ అండ్ బి మినిస్టర్ ఓఎస్‌డి డి. యుగేందర్‌రెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి పీఏ, అడిషనల్ ఓఎస్‌డి డి. వేణు, సయ్యద్ తారక్ అన్వర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ జాయింట్



సెక్రటరీ టూ గవర్నమెంట్ ఎల్.ఎల్.వి సుబ్బమ్మ, రవాణాశాఖ మంత్రి ఓఎస్‌డి రాకేష్, ఆరోగ్యశాఖ మంత్రి ఓఎస్‌డి డా. రామకృష్ణలను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కలుసుకొని పైన తెలిపినపనులను, ప్రజల సమస్యలను అధికారులకు వివరించగా, వారు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డా. రాఘమయి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ గోలి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

# గిరిజన మోర్చా సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జీగా భూక్యా శ్రీనునాయక్

కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

తెలంగాణలో గిరిజన మోర్చా కార్యకలాపాలను పటిష్ట పరచడంలో భాగంగా కామేపల్లికి చెందిన బీజేపీ గిరిజన మోర్చారాష్ట్ర నేత భూక్యా శ్రీను నాయక్‌ను సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జీగా నియమించారు.ఈ మేరకు శనివారం శ్రీనునాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జీగా నియమించినందుకు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణలకు శ్రీను నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన మోర్చా బలోపేతానికి అవిశ్రాంతంగా కృషి చేయడం జరుగుతుందని శ్రీను నాయక్ ఈ స్పష్టం చేశారు.

# ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్‌గా బాలకృష్ణ నియామకం



కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన ధారావత్ బాలకృష్ణ లంబాడ ఐక్యవేదిక ఇల్లందు అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులైయ్యారు. నియామకపు పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ యాదవ్, రాష్ట్ర ఛీఫ్ కో ఆర్డినేటర్ రమేష్ నాయక్, లంబడా ఐక్యవేదిక ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా సంఘ అభివృద్దికి గిరిజనుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని బాలకృష్ణ స్పష్టం చేశారు.అనంతరం తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మధిర,ఆగస్టు3(ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులతో బాదపడుతున్న అన్న మధిరలో ఉంటున్న తన తమ్ముడి ఇంటికి వచ్చి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మధిరలో శనివారం జరిగింది. హనుమకొండ పట్టణంలో నివాసముంటున్న ముచ్చర్ల ప్రవీణ్‌కు భార్య, ఇరువురు పిల్లలు. ఇతను ఒక ప్రయివేటు చిట్స్ కంపెనీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా వేదన పడుతున్న ఇతను శుక్రవారం రాత్రి మధిరలో ఉంటున్న సోదరుడు ముచ్చర్ల నవీన్ ఇంటికి వచ్చాడు. తమ్ముడితో సంతోషంగా గడిపిన ఇతను శనివారం ఉదయం ఇరువురు అన్నతమ్ములు కలిసి నవీన్ మాస్టర్‌గా పనిచేస్తున్న హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేసారు. ఆతరువాత ఇంటికి తిరిగి వచ్చిన మృతుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నాం ఇంటికి వచ్చిన అన్న తలుపు తెరిచి చూసేసరికి విగతజీవిగా ఉరికి వేలాడుతుండడంతో నిశ్చేష్టుడైన ఇతను పక్కింటివారికి విషయాన్ని వెల్లడించడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆర్‌కె ఫౌండేషన్ వారి సహకారంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు.

## యువకునిపై ఫోక్సోకేసు నమోదు


మధిర,ఆగస్టు3(ప్రభాతవార్త

మాయ మాటలతో మైనర్ బాలికను లోబర్చుకునేందుకు యత్నించాడన్న ఫిర్యాదుమేరకు ఎర్రుపాలెం మండలం గోపవరం గ్రామానికి చెందిన ఇనపనూరి దేవవర్మ(23) అనే యువకునిపై మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య ఫోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసారు. గతనెల 30న సాయంత్రం గోపవరం గ్రామానికే చెందిన మైనర్ బాలిక(17)ను సదరు యువకుడు,అతని స్నేహితురాలు లావణ్య సహకారంలో పట్టణంలోని వసతిగృహంలో చదువుకుంటున్న బాదితురాలి తండ్రికి బాగోలేదని,మధిరలోని ఓప్రయివేటు ఆసుపత్రిలో ఉన్నాడని సమాచారం ఇచ్చి పిలిపించారు. బాలిక బయటకు వచ్చిన తరువాత ఆజాద్‌రోడ్ ప్రాంతంలో వీరు ఉంటున్న ఇంటివద్ద లావణ్య దేవ వర్మను,మైనర్‌బాలికను వదిలి వెళ్ళగా, అవకాశం కోసం ఎదిరిచూస్తున్న దేవవర్మ మైనర్ బాలికను తన మాయమాటలతో లోబర్చుకునేందుకు యత్నించినట్లు మైనర్ బాలిక తల్లితండ్రులు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితునిపై ఫోక్సో ఆక్ట్ కింద కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పాల్వంచ క్రైం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:





వెంగళరావు కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కూలిపనులు చేసుకొని జీవించే వృద్దులు అలవాలసోమయ్య. శ్యామల దంపతుల ఇల్లు కాలిపోయింది. ఇంటితో పాటు ఇంట్లో ఉన్న సామాన్లు అన్ని కాలిపోయాయి.రూ.10 వేలు నగదు కాలిపోవడంతో వృద్దులు లబోదిబోమంటూ రోధిస్తున్నారు. వారి వద్ద ఉన్న పిల్లలు చదువుకునే స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, తమ దుస్తులు అన్ని అగ్నికి ఆహుతయ్యాయని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## చింటూపై కేసు నమోదు

**కామేపల్లి:** గోవింద్రాల గ్రామానికి చెందిన గుగులోత్ చింటూపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై బి.సాయికుమార్ తెలిపారు.కొత్త లింగాల గ్రామానికి చెందిన రైతు భూమి పైకి అక్రమంగా వెళ్ళి పంటను ధ్వంసం చేసినందుకు, రైతు నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేసినందుకు బాధిత రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించిన్నట్లు తెలిపారు.గతంలో కూడా అతనిపై పలు కేసులునమోదై ఉన్నాయని తెలిపారు.




# రెండు విడతల్లో రూ.53కోట్ల రుణమాఫీ

**-సర్వ సభ్య సమావేశంలో ఏవో నవీన్ వెల్లడి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ద్వారా రెండు విడతల్లో సుమారు రూ.53కోట్ల రుణమాఫీ దుమ్ముగూడెం మండల రైతులకు జరిగిందని దుమ్ముగూడెం వ్యవసాయ శాఖ అధికారి ఏ.నవీన్ తెలిపారు. దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీల్లో భాగంగా రెండు విడతల్లో దుమ్ముగూడెం మండలంలోని 3,370 మంది రైతులకు సుమారు రూ.53కోట్ల రుణమాఫీ అయ్యిందని వెల్లడించారు. ఇంకా రెండవ విడతలో భాగంగా రూ.1,50వేల నుంచి రూ.2లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన సమావేశం



దృష్టికి తీసుకుని వెళ్ళారు. రేషన్‌కార్డులు లేని వారికి రుణమాఫీ రాకపోతే ఆ రైతులు ఎవరిని సంప్రదించాలని ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకుని రాగా .. బ్యాంకు ఆఫీసర్లకు గాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళాలని ఆయన సమాధానం చెప్పారు. అనంతరం వైద్యశాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ, సెర్ప్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, తదితర శాఖలకు సంబంధించిన అధికారులు మూడు నెలల ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీనగరం గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య పాఠశాలలో అందరూ ఆదివాసీ గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఏకలవ్య పాఠశాలలో నూతనంగా వచ్చిన సిబ్బంది ఇతర రాష్ట్రాల నుంచి రావడంతో వాళ్ళు బోధించే ఇంగ్లీష్, హిందీ, విద్య విద్యార్థులకు అర్థం కాకపోవడంతో ఆయోమయంలో ఉన్నారని ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఏకలవ్య పాఠశాలలో పనిచేసే సిబ్బంది కేంద్ర ప్రభుత్వం నియమించడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి సిబ్బంది వచ్చారని, ఎంఈవో సమ్మయ్య సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఎంపీపీ, జడ్పీటీసీ పదవి కాలం పూర్తి అయినందున చివరి సమావేశానికి దుమ్ముగూడెం మండలంలోని అందరూ ఎంపీటీసీలు, అధికారులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో జీ.ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆర్‌అండ్ బీ డీఈ హరిలాల్, దుమ్ముగూడెం, నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.పుల్లారెడ్డి, డా.సుభాష్, ఏఈలు రాజుసుహాస్, రాము, ఈజీఎస్ ఏపీవో సుకన్య, సెర్ప్ ఏపీయం హేమంతిని, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రాజెక్టులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల పెద్దమిడిసిలేరు పం చాయతీ పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులో గుర్తు తెలియని మృతదేహాన్ని శనివారం ఉదయం ప్రాజెక్టు అధికారులు గుర్తించారు. ఈ విషయంపై చర్ల స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్సై మృతదేహాన్ని గత ఈతగాళ్ళ సాయం తో వెలికి తీసారు. మృతదేహం గుర్తుపట్టని విధంగా మృతిచెంది చాలా రోజులు కావస్తుండడంతో ఏ మాత్రం ఆనవాళ్ళు కనపడడం లేదని, ఒ మహిళగా గుర్తించడం జరిగిందని తాలిపేరు ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు. కా గా అధిక వర్షాల కారణంగా తాలిపేరు నది ప్రవాహంలో కొట్టుకుని వచ్చిందా లేక ఎవరైనా హత్యచేసి పడేసారా అనే విషయం తెలియాల్సి ఉంది.

## సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో శ్రమదానం

చర్ల, ప్రభాతవార్త :



సీఆర్‌పీఎఫ్ చర్ల 141 బెటాలియన్ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ పరిధి లోని పోలీసు స్టేషన్ ప్రభు త్వ వైద్యశాల పంచాయతీ కార్యాలయ సమీపంలో శ్రమదానం చేశారు. అధిక డ్రైనేజీలో అస్తవ్యస్తంగా పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చిమొక్కలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని, ర్యాలీని విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆగష్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ సంఘాల కమిటీ శనివారం పిలుపునిచ్చింది. మండల పరిధిలోని నడికుడి గ్రామసమీపంలో ఉన్న వీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆ సంఘాల కమిటీ సమావేశం శనివారం జరిగింది. మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఆదివాసీ సంఘాల నాయకులు ఒక తాటిపైకి వచ్చి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి విజయవంతం చేయాలని తీర్మానించి పిలుపునిచ్చారు. ఆదివాసీ మేధావులు, యువత ఉద్యోగస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్‌రావు, బొర్రం వీరభద్రం, కుంజా శ్రీనివాసరావు, సరియం కోటేశ్వరరావు, కణితి రాము దు, సోయం కామరాజు, తెల్లం హరికృష్ణ, పర్శ ముద్దరాజు, సోందె మల్లుదొర, రామకృష్ణ, సోడి చంటి, కుర్సం రవి పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో శ్రమదానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అధ్యాపకులు, ఉపాధ్యాయులు శనివారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పిచ్చిచెట్లను, తొలగించి శుభ్రపరిచారు. చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను రక్షించుకోవాలి

**-ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 4వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న వారిస్థూపానికి శనివారం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూనెం వీరభద్రం మాట్లాడుతూ .. సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్నటువంటి అన్యాయాలు, అక్రమాలపై, అధికారులపై మిలిటెంట్ పోరాటాలు చేశారని, తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు, ఆదివాసుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ ప్రజానీకానికి అండగా వారి హక్కుల రక్షణ కోసం అమలు కోసం ప్రజా పోరాటాలు



చేస్తూనే అసెంబ్లీలో సైతం గళం వినిపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి ఆదివాసీ యువత ఆదివాసీల అస్తిత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసీ సమితి (టీఏఎస్) అధ్యక్షుడు పూనెం కృష్ణదొర, ప్రధాన కార్యదర్శి సీనియర్ అడ్వకేట్ పాయం రవివర్మ, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు ముర్ల రమేష్, నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర నాయకుడు జగ్గా పుల్లయ్య, కుంజా శ్రీను, ఇరప శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుమతిపై సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుకూలంగా తీర్పు వెలువరించడంతో దుమ్ముగూడెం మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో గ్రామస్తులు, యువత సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ .. 30 యేండ్ల సుదీర్ఘమైన పోరాటానికి భారత సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూలమైన తీర్పుతో యావత్ మాదిగ జాతి సంతోషాలతో మునిగిపోయిందని, 30 యేండ్ల నుంచి చేస్తున్న న్యాయపోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అద్దం పట్టినట్లుగా ఉందని వారు తెలిపారు. రానున్న ఉద్యోగ నోటిఫికేషన్ వర్గీకరణ ఫలాలు అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ చేశారు. జాతీయ మాలమహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎడెల్లి గణపతి అధ్యక్షతన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కరపత్ర ఆవిష్కరణకు ముందుగా మండల కేంద్రంలోని పలు వీధుల్లో వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు అనే నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమణమూర్తి రాష్ట్ర నాయకుడు తడికల లాలయ్య మాట్లాడుతూ .. ఆగష్టు 7,8,9వ తేదీల్లో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్‌తో పాటు జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున ఈ దీక్షలలో పాల్గొనేందుకు మండలంలోని మాలలు, దళిత మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షుడు మోతుకూరి ప్రభాకర్‌రావు, మాలమహానాడు సీనియర్ నాయకుడు తోటమళ్ళ విజయరావు, తోటమళ్ళ కృష్ణారావు, నెట్ల అబ్బులు, రుంజా సుమన్, కొంగూరి సత్యనారాయణ, ఇప్ప ప్రభుదాస్, గడదేశి విద్యాసాగర్, నెట్ల రమేష్, బట్ట అనిల్, రుంజా బాబు, మేడబత్తిని గోవర్ధన్, చిట్టిమళ్ళ మురళి, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామా ప్రాజెక్టు నీళ్లు మండలానికి సాధించడమే రాజయ్యకు ఇచ్చే ఘన నివాళి

జూలూరుపాడు, ఆగస్టు 3 - ప్రభాతవార్త: సీతారామా ప్రాజెక్టు మండలానికి ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కమిటీ సమావేశం బానోత్ ఈశ్వర్ నాయక్ అధ్యక్షతన స్థాని సీపీఎం కార్యాలయంలో జరిగింది. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మూడవ వర్ధంతి సందర్భంగా సున్నం రాజయ్య అనునిత్యం పేద ప్రజలకు వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల పట్ల అసెంబ్లీలో ప్రస్తావించేవాడని, పేద ప్రజల పక్షపాతి అని అన్నారు. నాటి వైఎస్ ప్రభుత్వ హయాంలో దీనిని దుమ్ముగూడెం రాజు సాగర్ అని, నామకరణం చేశారు కానీ ఆ పనులు పూర్తి



కాలేదు. అనంతరం వచ్చినటువంటి టీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం దీనిని సీతారామా ప్రాజెక్టుగా నామకరణం చేసి రోళ్లపాడులో శంకుస్థాపన చేశారు కానీ ఈ జిల్లాలోని ఏ ఒక్క మండలానికి సాగునీరు ఇవ్వకుండా పక్క జిల్లాకు తీసుకెళ్లే ప్రయత్నం జిల్లాలోని మంత్రులు చేస్తున్నారు కానీ దీనివల్ల ఈ జిల్లా రైతాంగం తమ భూములను అతి తక్కువ ధరలకు ఇచ్చారన్నారు. ఈ సాగునీళ్లు వస్తే మా పంటలు బాగా పండుతాయని నీళ్ల సమస్య లేకఉండా భవిషనయత్ తరాలకు అవకాశం ఉందని ఎంతో ఆశలో చూశారు కానీ ఇప్పుడున్న మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. సాగునీటి కోసం జరిగే పోరాటంలో రైతాంగం పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాసా నరేష్, గార్లపాటి వెంకటి, బానోత్ మధు, వలమల చందర్‌రావు, గడిదేశి కనకరత్నం, లకావత్ శ్రీను, పెరుమాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సాగుకు సాయం ఏది ... పత్తాలేని రైతుబంధు

- రాష్ట్రంలో తలాతోక లేని పాలన నడుస్తుంది- బీజేపీ సుజాతనగర్ మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్



కొత్తగూడెం/సుజాతనగర్, - ప్రభాతవార్త: వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా ఇంకా సాగుకు సాయం అందలేదు.. రైతుబంధు సాయం పత్తాలేకుండా పోయింది... తెలంగాణ రాష్ట్రంలో తలాతోక లేని పాలన నడుస్తుందని సుజాతనగర్ బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ ఎద్దేవా చేశారు. జూన్ మొదటి వారం నుంచి వ్యవసాయ పనులు ప్రారంభమైనప్పటికీ ఆగస్టు నెల వచ్చే నాటికీ కూడా రైతులను ఆదుకునేటటువంటి రైతుబంధు పథకాన్ని పక్కదారి పట్టించి రైతుభరోసా అని చెప్పి కౌలు రైతు సాయం అని చెప్పి ఇంత వరకు దాని విధివిధానాలను ఖరారు చేయకుండా కాలక్షేపం చేస్తూ రైతులను నిండా అప్పుల ఊబిలో ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో అమలులోకి వచ్చినటువంటి రైతుబంధు పథకాన్ని రైతులకు సాయపడే విధంగా రైతులకు పెట్టుబడికి, ఎరువులకు, కూలీలకు చెల్లించుకునే విధంగా ఏర్పాటు చేసినటువంటి ఈ పథకాన్ని నిర్వీరనయం చేసేటటువంటి కుట్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ ఉందని అన్నారు. రైతు ప్రభుత్వం అన్ని చెప్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ కేవలం రుణమాఫీ పైన దృష్టి పెట్టి చిన్న, సన్నకారు రైతులకు అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. చిన్న, సన్నకారు, కౌలు రైతులను దృష్టిలో పెట్టుకొని వారికి సకాలంలో పెట్టుబడి సాయం అందించినట్లైతే వారికి ఎంతో సహాయం చేసినట్లు అవతుంది. అది వదిలేసి విధివిధానాలు ప్రజాభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేస్తున్నటువంటి మన జిల్లా మంత్రులను ఇపనపటికైనరా ఈ పథకంపై దృష్టి పెట్టి త్వరితగతిన పథకం అమలు అయ్యే విధంగా కృషి ఏయాలని డిమాండ్ చేశారు. పంటలు వేసి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు వ్యవసాయ శాఖ అదికారులు ఎంత విస్తీర్ణంలో పంటసాగు చేశారు. ఎన్ని ఎకరాలు సాగు చేశారని వివరాలు నమోదు చేసి ఇప్పటి వరకు ప్రభుత్వానికి నివేదిక అందించకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఈ విషయంలో ఇంకా జాపనయం జరిగితే బీజేపీ కార్యకర్తలు, నాయకులు, రైతు సోదరులతోనే మంత్రుల ఆఫీసులను, ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.


## దమ్మపేట సెర్ప్ ఏపీఎంను సస్పెండ్ చేయాలి

**- 24 నెలలు వీవోఏ వేతనం ఇవ్వకుండా మహిళలను ఇబ్బందులు పెట్టిన ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి**



కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త: దమ్మపేట మండలంలోని సెర్ప్ ఏపీఎం నాగేశ్వరరావు, సీసీ కృష్ణవేణి నిర్లక్ష్యం కారణంగా వీఓఏ (గ్రామ దీపిక)లకు రావాల్సిన 24 నెలల గౌరవ వేతనాలు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యాక కూడా ఇవ్వకుండా బాధ్యతా రాహిత్యంగా రిజెక్ట్ కొట్టి వచ్చిన వేతనాలు వెనక్కు పంపి వీవోఏలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఏపీఎం, సీసీ కృష్ణవేణిలను తక్షణం సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ అనుబంధ వీవోఏల యూనియన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీవోకు ఫిర్యాదు చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్యలు డీఆర్‌డీవో విద్యాచందనను కలిసి వినతిపత్రం అందించారు. నెలకు రూ.3900లతో నిత్యం ఎస్‌హెచ్‌జీ గ్రూప.ఉలకు సేవలు అందిస్తున్నారని, కనీసం రవాణా భత్యంలు సెల్ బిల్, జిరాక్సు బిల్ కూడా ప్రభుత్వం అందించడం లేదని, అన్ని కష్టాలు భరించి సేవలు చేస్తున్న గ్రామ దీపికలకు 6 నెలలకు ఒక్కసారి వచ్చేగౌరవ వేతనాలు ఇవ్వకుండా ఏపీఎం వచ్చిన జీతాలు వెనక్కు పంపటం దుర్మార్గమని అన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు నాగమణి, సీత, భార్గవి, రమ, శ్రీదేవి, భద్రమ్మ, వసంత, జ్యోతి పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిరసిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి



కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త: కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను నిరసిస్తూ రాష్ట్రశాసనసభ తీర్మానం చేయాలని, ప్రైవేటీకరణకు, వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటానికి ముందుకు రావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రగతి కోసం సింగరేణి సంస్థను కాపాడుకోవాలని అనాననరు. బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ నిలిపివేయాలని, తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులను ఎటువంటి షరతులు లేకుండా సింగరేణి సంస్థకు కేటాయించాలని జూలై 29 నుంచి సీపీఎం చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ బ్రాంచి నాయకులు రాంమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీన జరిగే బస్సు యాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయగిరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్‌బాబు, సమ్మయ్య పాల్గొన్నారు.

### వ్యవసాయ కూలీల రేట్ల కోసం పోరాడుదాం

చంద్రుగొండ, ఆగస్టు 3 - ప్రభాతవార్త: వ్యవసాయ కూలీల రేట్ల కోసం పోరాడుదామని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దిన్ని వేణు పిలుపునిచ్చారు. చంద్రుగొండలో వ్యవసాయ మహిళా కార్మికులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. రోజుకు కనీసం కూలీ రూ.600 ఇవ్వాలని, పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా 2016 కనీస వేతన జీవోను మార్పు చేయాలని వేణు డిమాండ్ చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**


## పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటాలి

**- ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ**



కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు3 - ప్రభాతవార్త: పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడానికి విస్తృతంగా మొక్కలను నాటాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఎస్‌బీఐ రీజీనల్ కార్యాలయంలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు వన మహోత్సవంలో భాగంగా తాము పనిచేస్తున్న శాఖల్లో, ఇళ్లల్లో మొక్కలను నాటి పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు మొక్కల పెంపకం పట్ల అవగాహనను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు రమేశ్‌కుమార్, శ్రీనివాసరావు, అబ్దుల్ ఇజాజ్ హమీద్‌ఖాన్, లీడ్‌బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, రీజినల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 6న సింగరేణి సేవాసమితి వృత్తిశిక్షణ పరీక్షలు



కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు3 - ప్రభాతవార్త: సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం కోర్సుల్లో వృత్తి శిక్షణను పూర్తిచేసిన మహిళలకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సీ సామ్యూల్ సుధాకర్ తెలిపారు. ఈనెల 6న ఉదయం 10నుంచి 12గంటల వరకు కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షకు హాజరయ్యేవారు ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను వెంట తెచ్చుకోవాలన్నారు. ఉత్తీర్ణతను సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ - హైదరాబాద్ వారు ధృవీకరణ పత్రాలను ప్రదానం చేస్తారని తెలిపారు.

## పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి సహకరించాలి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త: పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని





సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. మండలంలోని సీతారాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న సుమారు 200 మంది చిన్నారులకు ఆ ప్రాంతానికి చెందిన మూడ్ సంపత్‌కుమార్ ఏర్పాటు చేసిన రూ.45 వేలు విలువైన నోట్ పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, విద్యోపకరణాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుట్టిన ఊరుకు, ఓనమాలు నేర్పిన పాఠశాలకు తనవంతు సహకారం అందించాలని మూడ్ సంపత్‌కుమార్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బోడా రాములు, బానోత్ నెహ్రూ, మోహన్, భద్రు, వినోద్‌కుమార్, సుక్కి, బాలు, పరశురాం, చింటూ, గుమ్మడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి వీరభద్రం, హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అపరిశుభ్ర మరుగుదొడ్లను తొలగించాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు3 - ప్రభాతవార్త:*



జిల్లావ్యాప్తంగా ఉన్న అపరిశుభ్ర మరుగుదోడ్లను గుర్తించి తొలగించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా మాన్యువల్, స్కావెంజర్స్ సర్వే కమిటీ జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లావ్యాప్తంగా సర్వేను నిర్వహించి అపరిశుభ్ర మరుగుదోడ్లు, మాన్యువల్ స్కావెంజర్స్ ఉన్నారో లేదో కమిటీ నివేదికను అందజేయాలన్నారు. అపరిశుభ్ర మరుగుదోడ్లు ఉంటే వాటిని పూర్తిగా కూల్చివేయాలన్నారు. గ్రామ, పట్టణ స్థాయి, కేటీపీఎస్, సింగరేణి, రైల్వేస్ మొదలగు సంస్థల్లో సర్వేలను నిర్వహించి పూర్తి నివేదికను ఈనెల 7లోగా జిల్లా ఎస్సీ కులా అభివృద్ధి అధికారికి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి అనసూర్య, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజన్ అధికారి, ఎస్సీ అభివృద్ధిశాఖ పర్యవేక్షకులు హనుమంతరావు, ఎన్‌జీవోస్ నాన్ అఫిషియల్ మెంబర్ భూపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీలకు ఘన సన్మానం



*చంద్రుగొండ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

ఐదేళ్ల పదవీకాలం ముగించుకున్న ఎంపీటీసీలకు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బానోత్ పార్వతితో పాటు జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డిలను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఐదేళ్ల కాలంలో స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యత నెరవేరనచడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్‌టీవో

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్‌టీవో సదానందం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను ఐడీవోసీలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు కలిసి కట్టుగా పనిచేసి జిల్లా ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలి: హెచ్‌ఎం

*రుద్రంపూర్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, అప్పుడు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం మరింత సులభతరం అవుతుందని రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాలాజీ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రోత్, వారి అలవాట్లు, చదువులో వారి సామర్థ్యం తదితర వాటి గురించి తల్లిదండ్రులకు వివరించారు. గత ఏడాది సాధించిన ఫలితాలు తెలిపి ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. ఒక్కరోజు కూడా ఆబ్‌సెంట్ కాకుండా పిల్లలను ప్రతీరోజు పంపించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సెల్‌ఫోన్లు, టీవీలు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్నారు. తెలిసీ తెలియని వయస్సులో ఉన్న వారి అలవాట్లను గమనిస్తుండాలని అన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్నారు. ప్రహరీ క్లబ్ కమిటీ మెంబర్ ఎండీ ఆరీఫ్, టీచర్లు లక్ష్మీ, రాధ, రజియా సుల్తానా, కే.వెంకటేశ్వర్లు, చందక్రళ, గణేష్, కృష్ణవేణి, ప్రసన్నచారీ, ధీరజ్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి



*పాల్వంచ టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ప్రభుత్వంచేపట్టిన వన మహోత్సవంలో భాగంగా పాల్వంచ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. మొక్కలను నాటడం సామాజిక బాధ్యతగా అందరూ స్వీకరించాలని అన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతాంగం ఇబ్బందులు పడుతుందని, దానికై మొక్కలను నాటాలని అన్నారు. ఈ సందర్భంగా పాండురంగాపురం హైస్కూల్ ఉపాధ్యాయులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఎంపీటీసీ భూక్యా శంకర్, మైనేని వెంకటేశ్వరరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, ఆడెపు చిన్న వెంకట్రామయ్య, సీఈవో జి.లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకం

*పాల్వంచ టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కోసం ఉద్యమం చేసిన నేపద్యంలో వర్గీకరణకై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన నేపద్యంలో శుక్ర వారం రాత్రి పాల్వంచ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్‌పీఎస్ ఉద్యమ నేత మందా కృష్ణ మాదిగ, సీఎం రేవంత్‌రెడ్డిల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాలకు తలపాగా చుట్టి శాలువ కప్పి డప్పు కొట్టించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, దండోరా శ్రీను, దాసరి యాకయ్య, గొడ్ల మోహన్‌రావు, కొత్తపల్లి శ్రీను, మిర్యాల వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, మహిపతి రామలింగం పాల్గొన్నారు.

## గౌతంపూర్ పంచాయతీలో పారిశుధ్య పనులు

*రుద్రంపూర్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. పంచాయతీలోని మిలీనియం కాలనీ రెండేళ్ల బాబుకు డెంగ్యూ కేసు నమోదు కావడంతో ఆ పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. దోమలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. బ్లీచింగ్ చల్లించారు. పంచాయతీ కార్మికులు, సింగరేణి పారిశుధ్య కార్మికులు అందరూ కలిసి ప్రత్యేక పారిశుధ్య పనులు చేశారు. ఏఎన్‌ఎం మణి, ఆశాలు వెంకటలక్ష్మిలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఎస్‌బీఐ ఆధ్వర్యంలో వనమహోత్సవం

*రుద్రంపూర్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతీ ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చని, మనం మొక్కని రక్షిస్తే అది మనల్ని, మన కుటుంబాన్ని రక్షిస్తుందని ఎస్‌బీఐ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి అన్నారు. శనివారం రుద్రంపూర్ శాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన ఆయన మాట్లాడారు. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు తాము పనిచేస్తున్న శాఖల్లో, తమ ఇండ్లలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ బ్యాంకు మేనేజర్ సూరాడ ఈశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ గుగులోత్ వెంకన్న, క్యాషియర్ శశిప్రీతం, వరుణ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## సున్నం రాజయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



*ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర నాయకులు అమరజీవి సున్నం రాజయ్య ఆశయాలు సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం ములకలపల్లిలో సున్నం రాజయ్య 4వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం రాంబాబు మాట్లాడుతూ రాజయ్య తన జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేశారని అన్నారు. అసెంబ్లీలో, ప్రజాపోరాటాలలో పేద ప్రజల కోసం అగ్రభాగాన ఉండి అనేక ఉద్యమాలు నడిపారని, ఏజెన్సీలో గిరిజన సమస్యలపై ప్రభుత్వాలను ఎదిరించి సమస్యలు పరిష్కరించారని పేర్కొన్నారు. రాజయ్య ఆశయాలను సాదించే దిశగా మరిన్ని పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరి నాగేశ్వరరావు, పొడియం వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, కుంజా రామ్మూర్తి, సోయం కృష్ణ, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ అప్రోచ్‌లకు మరమ్మత్తులు చేయాలి

*ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



మండలంలో ఆర్‌అండ్‌బి రోడ్‌లకు అనుసంధానంగా ఉన్న సైడ్ అప్రోచ్‌లకు మరమ్మత్తులు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా కొట్టుకుపోయి ప్రమాదకరంగా ఉన్న రోడ్లను నరాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న చోట్ల అధికారులు వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరారు. ప్రధానంగా ములకలపల్లి నుండి మూకమామిడి రోడ్, మాధారం నుండి పెంట్లం, నల్లముడి, పొగళ్ళపల్లి రోడ్లు, పూసుగూడెం నుండి కొత్తూరు రోడ్‌లు పూర్తి దెబ్బతిన్నాయన్నారు. తక్షణం అధికారులు పరిశీలించి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా ఎగుర వేసి ఘనంగా జరపాలని ఆదివాసి సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి, న్యాయవాది ఊకే రవి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాచన్నగూడెం గ్రామంలో ఆదివాసీనాయకులు మడకం మహేష్ అధ్యక్షతన జరిగిన చట్టాల మీద అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసిగా పుట్టి, రిజర్వేషన్ ఫలాలు, హక్కులు పొందుతున్నటువంటి ప్రతీ ఒక్కరూ సగౌరవంగా ఆదివాసీ జెండా ఎగురవేసి కొమరం భీమ్, బిర్సా ముండా తదితర వారసత్వ ఉద్యమ నాయకుల విలువల్ని పునికి పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఆగస్టు 9న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంజా సూర్యనారాయణ, బాబూరావు వెంకటేష్, పరుశరాం, సురేష్, కుమార్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు, అధికారులకు సన్మానం

*బోనకల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

జడ్పీటిసి, ఎంపిటిసిల పదవీ కాలం ఈనెల 7న ముగుస్తున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటిసి, ఎంపిటిసిలకు, బదిలీపై వెళ్లుతున్న అధికారులకు అఖిల పక్ష పార్టీ నాయకులు, అధికారులు వారిని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పదవీ కాలంలో గ్రామాల్లో ప్రజలు తమకు ఎంతో సహకరించి గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తెచ్చినందుకు ముందుగా మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తమకు పదవి ఉన్నా లేకున్నా ముందు ముందు ప్రజా సమస్యలు తీర్చేందుకు ముందు ఉంటామని, పదవి ముఖ్యం కాదని వారు అన్నారు. ప్రజా సమస్యలు తీర్చడమే ముఖ్యమని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు





వస్తే సమస్యలను అధికారుల ముందు ఉంచేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా బదిలీపై వెళ్లుతున్న 11 మంది పంచాయతీ కార్యదర్శులను, అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, ఎంపిపి కంకణాల సౌభాగనయం, ఎంపిడిఓ లకావత్ రాజు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, ఎంపిటిసిలు గుగులోత్ రమేష్ (బోనకల్), కందిమల్ల రాధ (రావినూతల), కోటపర్తి హైమావతి (చొప్పకట్లపాలెం), సండ్ర శ్రీలక్ష్మి (చిన్న బీరవల్లి), ముక్కపాటి అప్పారావు (రామాపురం), కర్లకుంట దేవమణి (పెద్దబీరవల్లి), యంగల మార్తామ్మ (కలకోట), పారా శ్రీదేవి (ఆళ్లపాడు), పిల్లల మర్రి మహేశ్వరీ (ముష్టికుంట్ల), జెర్రిపోతుల సునీత (బ్రాహ్మణపల్లి), కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, సిపిఐ పార్టీ నాయకులు తూము రోషన్ కుమార్, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఘన సన్మానం

*చింతకాని,ఆగస్టు 3, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నాగులవంచ గ్రామలో అంబటి వెంకటయ్య నివాసం వద్ద పీఆర్టీయు ఆద్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఘన సన్మానం చేశారు. ఇటీవలనే రిటైర్డ్ అయిన మెదక్ జిల్లా బండపోసానిపల్లి రిటైర్డ్ గెజిటెడ్ ప్రదానోపాద్యాయులు అంబటి శాంతయ్య, పద్మ దంపతులను మోటమర్రి రిటైర్డ్ గెజిటెడ్ ప్రదానోపాధనఆయయుల ఎండి రహముద్దిన్, బీరోలు ప్రదానోపాధ్యాయులు సిరిపురపు రమణ, బచ్చోడు ప్రదానోపాద్యాయులు కన్నం రవీందర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు నాయకులు ఉండవల్లి వెంకటేశ్శరరావు, శివ నారాయణరెడ్డి, టి సహదేవ్, రెహముద్దీన్, రమణ, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## 5లోగా రైతుబీమా కు దరకాస్తు చేసుకోండి

*మధిర,ఆగస్టు3ప్రభాతవార్త*

ఈఏడాది జూన్28లోపు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలను పొందిన రైతులు రైతుబీమా కోసం నమోదుచేసుకునేందుకు ఈనెల5వరకు గడువు ఉన్నదని మండల వ్యవసాయాధికారి డిఎన్‌కెశ్రీనివాసరావు తెలిపారు. 18నుండి 59ఏళ్ళ వయస్సు కలిగిన వారు ఈబీమా స్కీం కింద నమోదుచేసుకునేందుకు అర్హులుగా తెలిపారు. అర్హులైన రైతులు బీమా దరకాస్తుకు గాను దరకాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌బుక్, పట్టాదారుకు చెందిన ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డుల నకలును జతచేసి సంబందిత గ్రామ విస్తరణాధికారికి గాని, వ్యవసాయాధికారి కార్యాలయంలో కాని అందచేయాలని సూచించారు.

## గురుకుల పాఠశాలలను సందర్శించిన రెవెన్యూ సిబ్బంది

*బోనకల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఉన్న గురుకుల, కస్తూర్బా పాఠశాలలను మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, పిల్లలకు మంచినీటి సౌకరనయం ఇబ్బంది లేకుండా చూడాలని, కిచెన్, స్టోర్ రూమ్‌లను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలని, రుచికరమైన బోజనాలు పెట్టాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. చదువుకోసం ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చు పెడుతుందని, కష్టపడి చదువుకుని ఉన్నత ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రుల కల నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో స్టోర్ రూమ్‌లను పాఠశాల పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికపుడు రూములు పరిశుభ్రంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల పిఈటి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

*మధిరరూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ పేర్కొన్నారు. శనివారం జరిగిన ఎంఆర్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి, రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 30సంవత్సరాల ఎంఆర్పీఎస్ ఉద్యమ ప్రయాణం అంతిమ విజయం, మందాకృష్ణమాదిగ సంకల్ప బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. 30సంవత్సరాల పోరాటంలో త్యాగాలు, అవమానాలు, నిందలు భరిస్తూ అంతిమ విజయం చేకూర్చిన మాదిగల దైవం మందకృష్ణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకపూడి శ్రీను, రాయబారపు దేవదాసు, ఆశీర్వాదం, కొండూరి రాజేష్, వేల్పుల పవన్‌కల్యాణ్, కనకపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



*మధిరరూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

తల్లిపాల వారోత్సవాలను శనివారం మడుపల్లి, మాటూరుపేట గ్రామాల్లో నిర్వహించారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి అంగన్‌వాడీ సెంటర్లో సెక్టార్ సూపర్‌వైజర్ జక్కుల నాగసరస్వతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత మాట్లాడుతూ తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు శిశువుకు రోగనిరోధక పెరుగుతుందన్నారు. డబ్బాపాలు, పోత పాలు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదలతోపాటు భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేడికొండ కల్యాణి, ఏఎన్‌ఎం లీలా, హెచ్‌ఎం అప్పారావు, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రాధా, మాణిక్యం, శివకుమారి, మేరీకుమారి, ఆయాలు విజయ, అరుణ, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు .మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి వీరబాబు మాట్లాడుతూ కాన్పు అయిన వెంటనే శిశువుకు తల్లిపాలు తాగించాలని, మొదటగా వచ్చిన తల్లిపాలలో రక్షణ కవచాలు, శిశువుకు వ్యాధినిరోధక శక్తిని పెంచే ఇమ్యూనో గ్లోబిన్స్ ఉండటం శిశువు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది శరత్‌బాబు, నిర్మల జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## హైకోర్టు ఎజిపికి సన్మానం



*మధిర,ఆగస్టు3ప్రభాతవార్త*

మాదిగరిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమంలో పాలుపంచుకున్న హైకోర్టు ఎజిపి మాదిగ న్యాయవాదుల అధ్యక్షుడు చాట్లనాగమణికుమార్‌ను శనివారం హైకోర్టు న్యాయవాదులు సన్మానించారు. విద్యార్థిదశనుండి వర్గీకరణ ఉద్యమంలో నాయకుడు మందాకృష్ణమాదిగ వెంట నడుస్తూ గ్రామగ్రామాన ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకుకృషిచేసారని న్యాయవాదులు పేర్కొన్నారు. జ్యుడీషియరీలో ఎస్సీలకు గవర్నమెంట్ ప్లీడర్, ఎజిపి పోస్టులలో నియమించేవిధంగా మణికుమార్ పోరాడి సఫలమయ్యారని వారు అన్నారు.

## అధికార పార్టీలోనే ఉన్నా ద్విపక్ష పాత్ర పోషించిన ఎంపిపి దొడ్డా: సండ్ర



*తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త*

తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధికార పార్టీలోనే ఉన్నా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రతిపక్ష నాయకుడి పాత్రే పోషించేవారని మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం ని అన్నారుగూడెంలో ఎంపిపి పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, దీంతో అధికారులను, పాలకపక్షాన్ని ప్రజా సమస్యలపై నిలదీయడంలో గుర్తింపు పొందారని కొనియాడారు. అధికార పక్షంలో ఉంటూనే విపక్ష పాత్ర పోషించడంతో అనేక సార్లు జిల్లా అధికారుల నుండి తమకు ఫోన్‌లు వచ్చాయని అభివృద్ధి చేయాలనే తపనతో దొడ్డా శ్రీను వ్యవహరించిన తీరు పలువురికి ఆదర్శంగా నిలవాలని గుర్తు చేశారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను రాజకీయంగా అనేక పదవులు అధిరోహించాలనే కోరిక ఉందని అయినా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృషితో మండలాన్ని అభివృద్ధి చేయడంతో తన వంతు పాత్ర నిర్వహించానని గుర్తు చేశారు. అధికారం పక్షంలో ఉన్నా తాను ఏనాడూ రాజకీయ కక్షలు కాని, వ్యక్తిగత విమర్శలు కాని చేయలేదన్నారు. తాను సిపిఎం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసి, 2019లో బీఆర్‌ఎస్‌లో చేరడం జరిగిందని గుర్తు చేశారు. ఎంపిటిసిలను జట్పిటిసి దిరిశాల ప్రమీల సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు.

**ఎంపిపి, జట్పిటిసిలను సన్మానించిన జర్నలిస్టులు...**



తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, జట్పిటిసి దిరిశాల ప్రమీలను తల్లాడ జర్నలిస్టులు సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు తాము చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేస్తూ అభినందనలు తెలిపారు.

# దళితబంధు యూనిట్లు అమ్మితే కఠిన చర్యలు

**లబ్ధిదారులకు వారంలోపు యూనిట్లను ఏర్పాటు చేయాలి**

**దళిత బంధు యూనిట్‌లు దారిమళ్ళితే సహించేది లేదు**

**నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలి**

**అధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి**




చింతకాని, ఆగస్టు 3, ప్రభాతవార్త

దళిత బంధు పథకం దారి మళ్ళితే సహించేది లేదని, వారం లోపల దారి మళ్ళిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శనివారం పేర్కొన్నారు. చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌తో కలిసి చింతకాని మండల దళితబంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చింతకాని మండలంలో అర్హులైన లబ్ధిదారులందరికి దళిత బందు పథక లబ్ధి మంజూరు అయినట్లు తెలిపారు. దళిత అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా 2వ దశ విజయవంతంగా పూర్తి చేసిన దళితబందు లబ్ధిదారులకు వారంలోగా 2వ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బందు పథకంలో చింతకాని మండల శాచ్యురేషన్ పద్దతిలోఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళితబంధు పతకం కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా..? లేదా...? అవి దారి మళ్ళాయా... విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా...? బదిలీ చేశారా...? గుర్తించి వాటన్నింటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బంధు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండ్రస్ట్రీయల్ పార్కు ను మంజూరు చేస్తామని ఆయన అన్నారు. డెయిరీ, మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్ చేయించింది. చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా...అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని ఆయన అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమైయ్యాయి...? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు...? విచారించాలన్నారు. జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయితీ రాజ్, ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. దళితబందు పథకం 100/100శాతం విజయవంత కావాలని, దళిత బందు పథకంలో లబ్దిపొందిన వారు ఏలా ఉపయోగించుకుంటున్నారనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బంధులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడం గాని వేరొక్కరికి దారాదత్తం చేయడానికి వీల్లేదని అన్నారు. దళిత బందు పథకం లబ్ధిదారులు ఆ పథకం ఏలా నిర్వహిస్తున్నారో చూసుకోవాల్సిన బాద్యత అధికారులదేనని, 100/100 పాళ్ళు దళితబందు లబ్ధిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ... జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్‌మోడ్‌లో ఎంపిక కాగా, 3462మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. 1888మంది లబ్ధిదారులకు 100శాతం దళిత బంధు లబ్ది చేకూర్చగా మిగిలిన 1574మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్లు మొత్తం ఫోనూ... రూ. 28కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 2కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి మంజూరు యూనిట్లు స్థితిగతులు ఆరా తీస్తారని, దళితబంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబందించి లబ్ధిదారులకు 2వ దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలని, వారి ఆర్థికాభివృద్ధికి ఏలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు. సమీక్షలో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు చేసినట్లు వాటి స్థితిగతులను వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార చైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీడీవో ఆర్ రామయ్య, తహశీల్దార్ అనంతరాజు, గ్రామ ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ...!

**మార్కెట్ ఆధునికరణపై మంత్రి తుమ్మల సమీక్ష**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరణకు శ్రీకారం**

**రైతుల ఉత్పత్తులు స్టాక్ సామర్థ్యం పెంచేందుకు చర్యలు**

**ఆధునీకరణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశం**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ పట్టనుంది. ప్రస్తుతం రైతులకు సంబంధించిన ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం కంటే అదనంగా నిర్వహించే విధంగా మార్కెట్‌ను ఆధునికరించేందుకు రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగులు సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ఆధునీకరణ కోసం అవసరమైన మార్పులు చేర్పులు చేసేందుకు ఏమి చేయాలనే అంశంపై శనివారం మార్కెటింగ్ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సచివాలయంలో మార్కెటింగ్ అధికారులతో సమావేశమైన మంత్రి తుమ్మల మార్కెట్‌లో ప్రస్తుతం ఎన్ని బ్యాగులు నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది ఇంకా ఎంత స్థాయికి పెంచాలని అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఖమ్మం మార్కెట్లో ప్రస్తుతం సుమారు 72వేల బ్యాగుల నిల్వ సామర్థ్యం ఉండగా ఆధునికరించడంతో ఈ సామర్థ్యాన్ని 1.37లక్షల బ్యాగుల వరకు పెంచుకోవచ్చు అని, అంతేకాకుండా ఓపెన్ ఏరియాలో నిల్వ ఉంచే అవకాశాన్ని కూడా కలిగించవచ్చుఅని దాని వలన మరో 1.20లక్షల బ్యాగుల సామర్థ్యానికి పెంచుకోవచ్చని అధికారులు వివరించారు. ఖమ్మం మార్కెట్ అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్ చేసి, నూతన సాంకేతికతతో దేశంలోనే అగ్రగామి మార్కెట్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా రైతులకు మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు పర్యావరణహితంగా మార్చి సౌర పానెల్ ఏర్పాటు చేసే విధంగా, నీటి సేకరణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ రైతుల ఉత్తమ వాణిజ్య సదుపాయాలు అందించే స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలను రూపొందించాలని, రైతులకు లాభం చేకూరే విధంగా పరిష్కారాలను రూపొందించాలని, ఖమ్మం మార్కెట్‌ను దేశంలోనే ఆదర్శవంతమైన మార్కెట్‌గా తీర్చిదిద్దాలని, ఆధునికరణ పనులు వేగంగా మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు.

## రేపటి నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం కార్యక్రమం

**- జూమ్ మీటింగ్‌లో వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేసిన డీఎంహెచ్‌వో**

కొత్తగూడెం, ఆగస్టు 3 – ప్రభాతవార్త:



ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు ప్రారంభం కానున్న స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి పీహెచ్‌సీల వైద్యాధికారులతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ప్రతీ ఆస్పత్రితో పాటు ఆస్పత్రి పరిధిలోని ప్రాంతాల్లో స్వచ్ఛదనం కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. వీధి కుక్కల బెడదపై దృష్టి పెట్టాలని, స్వయం సహాయక సంఘాలు, ఆశాలు, పాఠశాల సమావేశాల్లో డెంగ్యూ, మలేరియాపై ఐఈసీ ప్రచారాన్ని నిర్వహించాలని, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అన్ని పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో జ్వర సర్వే నిర్వహించాలని, ఏదైనా ప్రాంతంలో జ్వరాలు నివేదించబడినట్లైతే, ఆ ప్రాంతంలో ఇంటెన్సివ్ క్లీనింగ్, యాంటీలార్వా, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దోమల వృద్ధిని నిరోధించడానికి ఆయిల్‌బాల్‌ను తగినంత సంఖ్యలో తయారు చేయాలని, నిల్వ ఉన్న నీటి కొలనులలో వదలాలని, గంబూషియా చేపలను గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల సమీపంలోని నీటి ట్యాంకుల్లోకి వదలాలన్నారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో యాంటీ లార్వా రసాయనాలు స్ప్రే చేయాలని, ఫాగింగ్ ప్రతీరోజు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ స్పందన, డాక్టర్ మధువరన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిరంతర ప్రక్రియ

**- మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే చర్యలు తప్పవు**

**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహామాన్**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 3 – ప్రభాతవార్త:



వాహనాల తనిఖీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇది ప్రతీరోజు జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ రెహామాన్ అన్నారు. కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలో శనివారం నిర్వహించిన వాహనతనిఖీని ఆయన పరిశీలించారు. వాహనదారులతో మాట్లాడారు. ఇది రెగ్యులర్‌గా జరిగే ప్రక్రియ అని అన్నారు. నంబర్ ప్లేట్లు సరిగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ కేసులు నమోదు చేస్తామన్నారు. సైలెన్సర్ పొజిషన్ సరిగా ఉండాలని, ఎక్కువ సౌండ్ వచ్చే సైలెన్సర్లు వాడొద్దని, అన్ని పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రత్యేక సబ్‌జైలును శనివారం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. అండర్ ట్రయన్ ఫీజనర్స్‌కు ఉన్నటువంటి వెసులుబాటును వారికి ఉన్న హక్కులను నల్సా స్కీమ్ ద్వారా సేటల్ లీగల్ సర్వీస్ ప్రవేశపెట్టిన వెసులుబాటును తదితర అంశాలను పరిశీలించారు. ఖైదీలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించేందుకు జిల్లా క్లినిక్ లాయర్స్, ప్యానల్ లాయర్స్ ఉన్నారని జడ్జీ వివరించారు. భోజన వసతులు, ఉచిత న్యాయ సహాయం, ములకత్ సహాయం, టెలిఫోన్ సౌకర్యం లాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ముద్దాయిలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భానం శారద, ఆవులూరి సత్యనారాయణ, తిరుమలరావు, బండారురమేష్, సాధనపల్లి సతీష్, సంధ్య, మల్లేష్, రాంబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తాం





**మాది రైతు పక్షపాత ప్రభుత్వం**

**అందుకే వరుణదేవుడు ప్రాజెక్టులు,నింపి దీవించాడు**

**ధరణి బాధలు తొలగిస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరంఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాలకు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలో మొక్క నాటాక, మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక దేవతల దీవెనలు కూడా దక్కి మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జులై చివరి నాటికి నాగార్జున సాగర్‌లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ఎస్పి అధికారులను ఆదేశించారు.

**- రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం**

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అందుకే రూ.31వేలకోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వం మరొకటి లేదని తెలిపారు.

**- అప్పుడంతా భారమే -**

గత బీఆర్ఎస్ పాలనలో రూ.7లక్షల 16వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16,17గంటలు కష్టపడుతూ ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

**-ధరణి... ఇక బంగాళాఖాతంలోకే...**

గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ కలిసి రైతులను నిలువునా ముంచేలా ధరణిని ప్రవేశపెట్టి రైతులను గోసపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దీనిని బంగాళాఖాతంలో కలిపేస్తామని అప్పటి పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ప్రకటించారని ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్వే చేపట్టి అందరికీ ఆమోద యోగ్యంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే సరికొత్త పథకాన్ని త్వరలోనే ప్రవేశపె డతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటిసి బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపిపిలు బాణోతు శ్రీనివాస్, బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జుకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర ఆశోక్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్



**" స్నేహ బంధము.. ఎంత మధురము"**

**నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం**

**ఖమ్మంకల్చరల్ ఆగస్టు3 ప్రభాతవార్త:** " స్నేహ బంధము.. ఎంత మధురము.. చెరిగిపోదు తరిగిపోదు జీవితాంతము" "దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్ ..వాస్తవం రా దోస్త్ ..నువ్వే నా ప్రాణం" అంటూ సినీ కవులు,కవిత్వం రాసినా స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే..! అది స్వయంగా అనుభవిస్తే తప్ప అందులోని మాధుర్యం ఎవరికీ అర్థం కాదు.అంతటి ఉన్నతమైన స్నేహానికున్న ప్రాధాన్యతను చెప్పేందుకు ఏర్పాటైనదే "స్నేహితుల దినోత్సవం" 1935వ సంవత్సరం ఆగస్టు మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారం నాడు ఆత్మహత్య చేసుకోని మరణించాడు.దీనికి చలించిన అమెరికా ప్రభుత్వం ఆగస్టు మొదటి ఆదివారాన్ని "నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే" గా ప్రకటించింది.అప్పటి నుంచి ఫ్రెండ్‌షిప్ డే అలా అలా వ్యాపిస్తూ విశ్వవ్యాప్తమయ్యింది.సాధారణంగా ఒక మనిషి తనకు అవసరమైన బంధువులను ,సొంతవాళ్లను ఎంపిక చేసుకునే అవకాశముండదు.కానీ మంచి స్నేహితులను ఎంపిక చేసుకునే అవకాశం మాత్రం ఉంటుందని పెద్దలు చెబుతుంటారు. నేడు ఉన్న ఊరును ,కన్నవారిని వదలి.ఉన్నత చదువుల కోసం ,ఉద్యోగాల కోసం నగరాలకు ,విదేశాలకు వలసబాట పట్టిన వారికి స్నేహితులే అన్నీ అవుతారు. కాలేజీలలో, కాంపస్‌లలో, క్యాంటీన్‌లలో ,క్లాస్ బ్రేక్ సమయంలో స్నేహితులు ఒకరిపై నొకరు వేసుకునే జోకులు,కామెంట్లు,చిలిపి తగాదాల వెనుక అంతర్లీనంగా వారి మధ్య దాగి ఉండే మమతాను రాగాలు ప్రేమ భావాన్ని,స్నేహభావాన్ని వెలికితెస్తుంటారు. తప్పు చేసినప్పుడు ,చెడు మార్గంలో వెళుతున్నప్పుడు స్నేహితుల సుతిమెత్తని మందలింపులతో జీవితాలను చక్కదిద్దుకున్నావారు ఎందరో ఉన్నారు.ఈ రోజున పలు ప్రాంతాలలో యువతి,యువకులు తమ స్నేహానికి గుర్తుగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను పరస్పరం కట్టుకోని శుభాకాంక్షలు చెప్పుకుంటారు.బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారు స్వీట్లు,గ్రీటింగ్ కార్డులు ద్వారా పరస్పర అభినందనలను తెలియజేసుకుంటారు. కాలేజి యువతతో పాటు చిన్నారులు, మహిళలు,ఉద్యోగులు ఈ ఫ్రెండ్‌షిప్ డే ను చాల ఉత్సాహంగా జరుపుకుంటారు."అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం" చిన్నారులకు కూడా పెద్ద క్రేజ్‌గా మారింది.ఉదయాన్నే లేచి చిన్నారులు తమ స్నేహితులను కలవడాని ఎంతో ఉత్సాహం చూపుతారు.పేరు పేరున తమ స్నేహితులను గుర్తుంచుకోని వారందరికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టాలని తల్లిదండ్రుల చెంత మారాం చేసి ఫ్రెండ్స్ ఎంత మంది ఉన్నారో అన్ని ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కొనిపించుకోని మరీ పాఠశాలల స్నేహితుల ఇళ్లకు వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతుంటారు.ఇలాగే స్నేహంలోని సరిగమలను ఆస్వాదిస్తూ చిన్నా బేధం లేకుండా ఈస్నేహ మధురిమలు కలకాలం నిలుపుకోవాలని మనసారా కోరుకుందాం.అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లకు గిరాకి పెరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ఎస్సీవర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు**

**కార్పొరేషన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** నగరంలో లెనిన్‌నగర్‌లో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుత ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ స్వాగతిస్తుందని నాటి నుండి నేటి వరకు ఎస్సీ వర్గీకరణను బలపరచిందని విద్యార్థి యువజన మహిళా సంఘాలతో కూడిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ముందంజలో పోరాడిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏబిసిడిలుగా గుర్తించి వారికి ప్రత్యేకమైన స్థానాలను ఏర్పాటు చేయాలని విద్యా ఉద్యోగ అవకాశాలను సమానత్వాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఉద్యోగ నియమాకలోన ఎస్సీ వర్గీకరణను నిలుపుదల చేయకుండా యదావిధిగా నడవాలని ఉద్యోగోన్నతులు పొందాలని వారు అన్నారు. సెల్యూట్ క్యాస్ట్ వెనుకబడిన తరగతుల వారి విధి విధానాలను గ్రహించి పొందుపర్చవలసిన డాక్యుమెంటరీలో వర్గీకరణ అనేది క్షుణ్ణంగా ఏర్పాటు చేయాలని అదే విధంగా విద్య వైద్యం వంటి ప్రభుత్వ పథకాలను అందరికి వర్తింపజేసేలా గుర్తించాలని స్థానిక సంస్థల ఎన్నికల నుండి ఎమ్మెల్యే ఎంపీ స్థానాల వరకు సమానమైన హక్కులను వారికి కల్పించాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఇందులోనే 8 ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మినారాయణ, బజ్జూరి వెంకట్‌రామిరెడ్డి, వై.ప్రకాష్, గొర్రెపాటి రమేష్, ఐ.వెంకన్న, ఎస్‌కె.సుభాన్, వివిరావు, పిడిఎస్‌యు నాయకులు మస్తాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



పట్టణంలోని భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహణ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అతివేగం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతో జరుగుతున్నాయని అన్నారు. చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరుగడానికి ముఖ్య కారణం ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపే వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వలన మరణాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని, అలాగే విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యవసానాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా, ఇష్టంతో కష్టపడి పదివి ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంఓ ఏఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్‌లు రామకృష్ణ, రమేష్, ప్రిన్సిపల్ రమేష్ తెలంగాణ ప్రిన్సిపల్ హెచ్. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో ఆనందబాబు, అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, జీ.బాలకృష్ణ, తోట, జయప్రసాద్, మాన్సింగ్ సామాజిక కర్యకర్త కొప్పుల మురళి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోల్ బ్లాకుల వేలం ఆపాలి- తెలంగాణ కోల్ బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి






*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు3 :*

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కోల్ బ్లాకుల వేలం ఆపాలని తెలంగాణలోని కోల్ బ్లాకులను సింగరేణికే కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఆయన శనివారం సీపీఎం సింగరేణి పరిరక్షణ యాత్రలో బాగంగా సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ సహస సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగించబోతుందని అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి కోల్ బ్లాక్‌ను కూడా వేలం పెట్టిందన్నారు. ఈ విధానాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి గనులు తెలంగాణకు కొంగుబంగారం అని, కార్మికుల కష్టంతో సిరులు కురిపిస్తున్నాయని అన్నారు. బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ అని అన్నారు. శ్రావణపల్లి కోల్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకుని కేంద్రంమీద వత్తిడి తేవాలన్నారు. సింగరేణి బొగ్గు బాక్లకుల సాధన కోసం జూలై 29 నుంచి ఈ నెల 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే మణుగూరు ఏరియాలో పర్యటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిబాబా, భూపాల్, ఆశయ్య, మంద నర్సింహారావు, బి. మధు, ఏజే. రమేష్, అన్నవరపు కనకయ్య, వల్లూరి వెంకట రత్నం, గద్దల నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబ శివరావు, మాచారపు లక్ష్మణ్‌రావు, నందం ఈశ్వర్ రావు, టీవీఎంవీ ప్రసాద్, కొడిశాల రాము లు, నర్సింహారావు, రాంమూర్తి, విల్సన్, లక్ష్మణ్‌రావు, రాజు, నాగమణి, పద్మ పాల్గొన్నారు.

# అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లపై ఆరోగ్య సదస్సులు నిర్వహించాలి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు3 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లపై ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించాలని ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు నాగేల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ ఆఫీస్‌లో విలేకర్లతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం సింగరేణి ఉద్యోగులు వర్షా కాలంలో విష జ్వరాల బారిన పడకుండా సింగరేణి సంస్థ యాజమాన్యం ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించేదని అన్నారు. ఇప్పుడు ఉద్యోగుల ఆరోగ్యపై పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు మైన్స్, డిపార్టుమెంట్‌లపై ఆర్యోగ అవగాహన సదస్సులు నిర్వహించలేదన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు ఆరోగ్యంపై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఆయన కోరారు.

**-మణుగూరు వరకు కాకతీయ ట్రైన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలి**

సింగరేణి సంస్థ యాజమాన్యం కొవిడ్ సమయంలో నిలుపుదల చేసిన కాకతీయ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను మణుగూరు వరకు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు నాగేల్లి వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తగూడెం వరకే పరిమితం అవుతన్న దృష్ట్యా మణుగూరు వరకు ట్రైన్ సేవలు కొనసాగించాలని అన్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కోల్‌బెల్ట్, మణుగూరు బీటీపీఎస్, అశ్వాపురం హెవీవాటర్ ప్లాంట్ లాంటి భారీ పరిశ్రమలు ఇక్కడే ఉన్నాయని మణుగూరుకు ట్రైన్ సేవలు నిలుపుదల చేయడం బాధాకరమని అన్నారు. ఈ నెల 18న నుంచి రైల్వే అధికారులు ట్రైన్ సేవలు తిరిగి పునరుద్ధరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో ప్రతిష్టించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులను పలుమార్లు కొరినట్లు, అయినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ విషయంపైన ఏరియా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు.

# ఎంపిపి, ఎంపిటిసీలకు ఘన సత్కారం



*పినపాక, ఆగస్టు 03, ప్రభాతవార్త*

ఈ నెల 6తో మండల పరిషత్ పాలకవర్గం పదవీ కాలం పూర్తవుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ సూర్య నారాయణ ఆధ్వర్యంలో మండల పరిషత్ పాలక వర్గంతో చివరి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. గడిచిన ఐదేళ్లల్లో మండలాభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపిపి గుమ్మడి గాంధీ, ఎంపిటిసిలు మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించడం, గ్రామాల, మండలాభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ఐదేళ్ల పదవీ కాలం ఎంతో సంతృప్తి ఇచ్చిందని, జీవిత కాలం గుర్తుండి పోతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ఆ ప్రాంత అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో పని చేస్తున్న వెంకటారవుపేట సెక్రటరీ బాబురావు పదవీ విరమణ పొందడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం మండలం నుంచి బదిలీపై వెళ్లిన సెక్రటరీలను ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు రవిశేఖర్ వర్మ, కోఆప్షన్ సభ్యులు జహంగీర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ వైద్యులు, పలు శాఖల అధికారులు, ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యులు బూర శంకర్, బిల్లా నాగేందర్, తోట గంగాధర్, కట్టా శ్రీనివాసరావు, శ్రీరాం బృహస్పతి, సనప భరత్, గొడిశాల చంద్రం, శ్రీను పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

*పినపాక, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గాండ్ల బయ్యారం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో శనివారం తల్లిపా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు అంగన్‌వాడీ టీచర్ సావిత్రి తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో అవగాహన కల్పించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభాస్యం, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జమున, అంగన్‌వాడీ ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారి బదిలీ

*పినపాక, ఆగస్టు 03, ప్రభాతవార్త*

ఏదూళ్ల బయ్యారం క్లస్టర్‌కు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు సాధారణ బదిలీల్లో భాగంగా మణుగూరు మండలం మణుగూరు గ్రామీణ ఏఈఓగా బదిలీ అయ్యారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రైతులకు పలు సూచనలు, సలహాలు చేసిన ఏఈఓ బదిలీ కావడం బాధాకరమని పలువురు రైతులు తెలిపారు.

## గోవింద్రాలలో ర్యాలీ, ప్రతిజ్ఞ




*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల 5 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ సారధ్యంలో శనివారం తల్లులు, గర్బిణీల, పిల్లలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం 6నెలలు నిండిన పాపకు అన్నప్రాసనం చేసి ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. అమ్మ పాలే బిడ్డకు అమృతం అని సూపర్‌వైజర్ లలితమ్మ అన్నారు. బిడ్డకు తల్లిపాలు ముద్దు అని పోత పాలు వద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ రమేష్, అంగన్వాడీ టీచర్లు కళ్యాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు.పినపాక, కరకగూడెం

## ఆకుట్టకున్న ఎక్సలెంట్ విద్యార్థులు



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు3 :*

మణుగూరు మండల కేంద్రంలోని ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్ నందు శనివారం వాటర్ మెలన్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వాటర్ మెలన్ ఫ్రూట్‌కు సంబంధించిన ఫ్యాన్సీ డ్రస్‌లో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం ఎక్సలెంట్ విద్యాసంస్థల ఛైర్మన్ యూషఫ్ షరీఫ్ వాటర్ మెలన్ ఫ్రూట్‌లో ఉండే పోషక విలువలను గురించి విద్యార్థులకు తెలిపారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు3 :*

జాబ్ క్యాలెండర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగులను మోసం చేస్తుందని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సృజన్ అన్నారు. ఆయన శనివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లె ఎక్కడ స్పష్టత లేదన్నారు. 2025-2029 వరకు నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ల పూర్తి వివరాలు లేవన్నారు. ఇది నిరుద్యోగులను మోసం చేసే జాబ్ క్యాలెండర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగులందరికీ న్యాయం చేసేలా నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు జక్కం రంజిత్, తాళ్లపల్లి నాగరాజు, దేగల సంపత్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లి పాలు శ్రేయస్కారం



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు3 :*

మణుగూరు మండలం కూనవరం గ్రామం ఎన్టీఆర్ నగర్‌లో అంగన్‌వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలత తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మణుగూరు ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మీ మాట్లాడుతూ పిల్లలకు తల్లి పాలు శ్రేయస్కారం అని, పుట్టిన వెంటనే శిశువులకు తల్లి ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో నాగేశ్వరరావు, అరుణ, లీలావతి, శ్రీదేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని జీఎల్‌బీకేఎస్(ఇఫ్టూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బయ్య వరప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ జీ.వి. మోహన్‌రావుకు నాయకులు అందజేశారు. సింగరేణి యాజమాన్యం గడిచిన ఆర్థిక సంవత్సర లాభాలను ప్రకటించకుండా 5 నెలలుగా తాత్సారం చేస్తుందన్నారు. కార్మికులకు 35శాతం బోనస్ ప్రకటించాలని అన్నారు. యాజమాన్యం చట్టాలకు వ్యతిరేకంగా రెడ్, ఎల్లో



కార్డులను ప్రవేశపెట్టిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో, ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక భూమిక పోషించే కాంట్రాక్టు కార్మికులకు సైతం 10 శాతం లాభాల బోనసును వర్తింప చేయాలని అన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు సకాలంలో వైద్యం అందించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సత్వర వైద్యం అందక కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గనుల్లో, విభాగాల్లో రక్షణ చర్యలను విస్మరించి ప్రమాదానికి గురయ్యే కార్మికులను కారకులుగా చూపించే ఎల్లో, రెడ్ కార్డులను వెంటనే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ సీనియర్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, నాయకులు ఏ.మహేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం..పచ్చదనంను వినూత్నంగా నిర్వహించాలి: ఛైర్మెన్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలని, పచ్చదనంతో వరిఢవిల్లాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛదనం-పచ్చదనంకార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఇల్లెందు పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం పురపాలక కార్యాలయ సమావేశమందిరంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని



నిర్వహించారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను ఇల్లెందు పురపాలకంలో వినూత్నంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవాలని అన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అనేక కార్యక్రమాలలో ఇల్లెందు పురపాలకం రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఎటువంటి లోటుపాట్లు రాకొండా జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం పట్టణంలోని డీఆర్‌సీసీ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ అంకుశ్‌షావలి, డీఈ, ఏఈ, ఆర్ఐ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఇన్స్పైర్ దోహదం చేస్తుంది

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారయ్యేందుకు ఇన్స్పైర్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని ఇల్లెందు విద్యాశాఖ అధికారి పి.కృష్ణయ్య, జిల్లా ఇన్స్పైర్ అధికారి ఎస్.చలపతి అన్నారు. శనివారం సింగరేణి పాఠశాలలో ఆళ్లపల్లి, టేకులపల్లి, గుండాల, మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల విద్య నుంచే సైన్స్పైర్ పట్ల అవగాహన కల్పించి



ప్రోత్సహిస్తే భవిష్యత్తులో శాస్త్రసాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా 5 ప్రాజెక్టులు తప్పని సరిగా అప్‌లోడ్ చేయాలని అన్నారు. ప్రాజెక్టులను అప్‌లోడ్ చేయని పాఠశాలలపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్స్పైర్‌లో జాతీయ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు ఐఐటి ప్రవేశంలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రాజెక్టులను ఏ విధంగా అప్‌లోడ్ చేయాలో వివరించారు. రిసోర్స్ పర్సన్ సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రాజెక్టుల పట్ల విద్యార్థుల్లో ఎలా అవగాహన కల్పించాలో వివరించారు. సామాజిక సమస్యలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎస్‌సీ కో-ఆర్డినేటర్ సంపత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నోడల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండలం మామకన్న గిరిజన సంక్షేమ శాఖ ఉన్న పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లును టీటీడీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లాశాఖ, గుండాల శాఖ కార్యదర్శి బాలు, కాంతారావు, పి.వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, డీఎన్ఆర్, టీపీటీఎఫ్ మండల ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, బి. రామయ్య, ఐ.రామచంద్రయ్య, ప్రమోద్ ప్రధానోపాధ్యాయుడిని సన్మానించి



మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడిగా ఎంతో అంకిత భావంతో పనిచేస్తారని అన్నారు. గిరిజన బిడ్డగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

# 9న ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వాలు జరపాలి

**కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఈ నెల 9న ఆదివాసీ గిరిజన హక్కుల దినంగా జరపాలని ఐక్యరాజ్యసమితి చేసిన సూచనలను పాటిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఎల్ హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం కామేపల్లిలో గిరిజన సంఘం నాయకులు బాదావత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన గిరిజన సంఘాల ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు గిరిజనలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుకు ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు కల్పించడానికి గతంలో ఏర్పాటు చేసిన జీవో నెంబర్ 3 నీ సుప్రీం కోర్టు రద్దు చేయడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాల కొరకు జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేయాలని కోరారు. గిరిజన తెగలు అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన స్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి తగిన స్థాయిలో బడ్జెట్ ను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఆగస్టు 9న ఖమ్మంలో జరిగే గిరిజన దినోత్సం సందర్భంగా గిరిజన తెగల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిభవించే విధంగా జరుపుతున్నట్లు వారు తెలిపారు.ఖమ్మం లో జరిగే ప్రదర్శన సభలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జర్నలిస్టు కొర్ర గోపి నాయక్, గుగులోత్ మంగీ లాల్,జనసేన మండల అధ్యక్షులు అంగోత్ శ్రీనివాస్ నాయక్, లావుడ్యా భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎంతో బలం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** పుట్టిన పిల్లలకు తల్లి అందించే ముర్రుపాలు పిల్లలకు ఎంతో బలాన్ని చేకూరుస్తుందని 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి అన్నారు. శనివారం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. గర్భిణీలు పిల్లలకు ముర్రుపాలను అందించడం వల్ల బిడ్డతో పాటు తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుందని అన్నారు. తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తప్పని సరిగా తమ బిడ్డల ఆరోగ్యానికై తల్లిపాలను పట్టించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించే తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఫలితంగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి, ఆయా సుజాత, ఏఎన్ఎంలు, ఆశ, ఉమ, మహిళలు పాల్గొన్నారు.

## రాజయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య నాలుగో వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో నాయకులు నబి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సున్నం రాజయ్య సాధారణ జీవితాన్ని గడిపారని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గా ప్రజల కోసం అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారన్నారు. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు బస్సులో వెళ్లి అసెంబ్లీ సమావేశాలకు సైకిల్‌పై వెళ్లేవారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడకుండా ప్రజల సమస్యలపై పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కర్యాక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, రాజమౌళి, ఆర్జిజే, రాజు, అబ్బాస్, సత్యనారాయణ, నాగరాజు, వీరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ యాత్ర సభను జయప్రదం చేయండి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణి పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్ర 4వ తేదీ ఇల్లెందుకు చేరుకోనున్నదని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు అబ్దుల్ నబి కోరారు. 5వ తేదీవరకు కొనసాగనుందని , ఇల్లెందులోని కొత్తబస్టాండ్ వద్ద ఉదయం 10గంటలకు సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని సింగరేణి గనులు, విభాగాలతో పాటు వివిధ రంగాల కార్మికుల అడ్డాల వద్ద సభ విజయ వంతంకై సమావేశాలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణిపై అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సింగరేణిని కాపాడుకునేందుకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మన్యం మోహన్‌రావు, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, మహమూద్, లక్ష్మణ్, నాగరాజు, భద్రూ, సత్యనారాయణ, ప్రేమ్‌సింగ్, రాజేశ్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సెర్ప్ ఏపియంను సస్పెండ్ చేయాలి

### గ్రామదీపికల వేతనం అందించలేదని డిఆర్డీవో పిడి కి ఫిర్యాదు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : 24 నెలలుగా తమ న్యాయమైన జీతాలను ఇవ్వకుండా నిలిపివేసి , మండల ఐకెపి సెర్ప్ ఏపియంఒ తన వేతనాలను స్వంత ఖాతాలకు మళ్లించుకున్నారని, అవినీతి కార్యకలాపాలకు పాల్పడిన ఏపియంఒను ఉద్యోగ భాధ్యతలనుండి తక్షణమే తొలగించాలని గ్రామదీపికల యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డిఆర్డీవో పిడి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏఐటియుసి అనుబంధ సంఘాలైనటువంటి గ్రామదీపికల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ , జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్యలు



శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామదీపికల కనీస వేతనాలు రూ.3,900లు నెలకు క్రమం తప్పకుండా అందించాల్సి ఉండగా వాటిని కూడా రెండు సంవత్సరాలుగా అంటే 24 నెలలుగా చెల్లించకుండా అట్టి సొమ్మును మొత్తం ఎపిఎంవో నాగేశ్వరరావు, సిసి కృష్ణవేణిలు వద్దనే ఉంచుకొని వాటిని తమ స్వంత ఖాతాలలో నిల్వచేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన జీతాలను తిరిగి వెనకకు పంపడం ఎంతవరకు సమంజసమని, నిత్యం ద్వారా గ్రూప్ లకు అనేక సేవలు అందిస్తున్నామని, టిఏ బిల్స్, డిఏ బిల్స్ కూడా లేవని , ప్రతి 6 నెలలకు ఇచ్చే కనీస వేతనాలు కూడా సక్రమంగా అందించకుండా సిసి కృష్ణవేణి, ఏపియంఒ లు దాటవేసే ధోరణితో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సదరు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని కోరుతూ సెర్ప్ కమీషనర్ దివ్య,మహిళా కమీషనర్, మానవ హక్కుల సంఘం,ఎస్సీ ఎస్టీ కమీషన్ లకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు డిఆర్డీవో పిడి చందన స్పందిస్తూ వేతనాలు ఎందుకు చెల్లించకుండా తిరిగి పంపించారో విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామదీపికలు నాగమణి,సీత,భార్గవి,రమ,శ్రీదేవి,భద్రమ్మ,వసంత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## విద్యుత్‌ఘాతానికి గురై ఆవు మృతి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త: విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వేదాంతపురం సమీపంలో ఓ తోటలో మేతకు వెళ్ళిన ఆవు కరెంట్ తీగలను తాకడంతో మరణించింది. దివి నాగు అనే రైతుకు చెందిన ఈ ఆవు మరణిచడంతో ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## పేటలో సున్నం రాజయ్య 4వ వర్ధంతి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త: స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతిని గంగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య పాల్గొని రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయ్య తన 25వ ఏటనే సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై కుంజా బొజ్జి ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు న్యాయకత్వం వహించి ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. భద్రాచలం నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నిరంతరం ప్రజల సమస్యలపై తనదైన శైలిలో పోరాటాలు జరిపి పరిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి చిరంజీవి, గడ్డం సత్యనారాయణ, తగరం నిర్మల, సీతారామయ్య, నాగేశ్వరావు, సూరిబాబు, ఏసు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు అన్నదానం



తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త: తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో రీజన్ చైర్‌పర్సన్ బిపిసి రావు జన్మదినం సందర్భంగా శనివారం 50 మంది వ్యవసాయ కూలీలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, ఎర్రి నరసింహారావు, చాపల నరసింహారావు, ఎస్.బి. ప్రసాద్, వ్యవసాయ కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలకు మండల విద్యార్థి ఎంపిక అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సోయం అనుజ్యోతిక మండలంలోని యుపిఎస్ వెంకటాద్రిగూడెం పాఠశాలలో 4వ తరగతి చదువుతూ తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలకు ఎంపికైంది. సాధారణ ఆదివాసి కుటుంబం సోయం అనుక్-నాగలక్ష్మి దంపతుల కూతురైన అనుజ్యోతిక క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం పట్ల శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో చక్కని ప్రావీణ్యతను సంపాదించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం జ్యోతికకు పుస్తకాలు పంపిణీ చేశారు. క్రీడా పాఠశాలకు ఎంపికైన అనుజ్యోతికను ఎంఇఒ, ముష్టిబండ హెచ్ఎం సత్య ప్రసాద్, కృష్ణమోహన్, గ్రామ పెద్దలు సోయం వీరభద్రం తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తుందని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు నారం రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన జాబ్ క్యాలెండర్ 2025-29 వరకూ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లో పూర్తి వివరాలు లేవని అన్నారు. ఇది నిరుద్యోగులను మోసం చేసే జాబ్ క్యాలెండర్ అని అన్నారు. స్పష్టత లేని జాబ్ క్యాలెండర్‌లో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులందరికి న్యాయం జరిగేలా నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

## యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:



యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి కుంజా అర్జున్ పిలుపునిచ్చారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు వంటి గంజాయి, డ్రగ్స్ వాడకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేసుకొని ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని అన్నారు.

## 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

దమ్మపేట రూరల్ ,ఆగస్టు 3 ప్రభాతవార్త : వర్షాకాల ప్రభావం తీవ్రతరం కాకముందే పంచాయితీలు, గ్రామాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఈ నెల 5 వతేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని పంచాయితీ ఇన్‌చార్జి కార్యదర్శి గుంటుపల్లి సురేష్ కుమార్ కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్ ద్వారా శనివారం అందిన సమాచారం మేరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనంప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చన్నారు.ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యువకులు, ప్రకృతి ప్రేమికులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తల్లిపాలు బిడ్డకు క్షేమం

దమ్మపేట,ఏజెన్సీ, ఆగస్టు ,3,ప్రభాతవార్త ;



తల్లిపాలే బిడ్డకు క్షేమమని బిడ్డ పుట్టగానే వెంటనే ముర్రిపాలు తాగించినట్లైతే అవి రోగ నిరోధక శక్తినిస్తాయని మల్లారం సెక్టార్ సూపర్వైజర్ సాలమ్మ అన్నారు.దమ్మపేట వన్ అంగన్వాడి కేంద్రంలో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 1 తేది నుంచి వారం రోజులపాటు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించటం జరుగుతుందని దీనిలో భాగంగా తల్లులు పిల్లలతో తల్లిపాల వారోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి ఆమె వివరించటం జరిగింది.తల్లిపాలు బిడ్డ తాగటం వలన భవిష్యత్తులో షుగర్,ఉభకాయం,క్యాన్సర్ లాంటి వ్యాదులు రాకుండా ఉంటాయని ముర్రిపాలలో అంతటి రోగ నిధక శక్తి ఉంటుందని సాలమ్మ వివరించారు.తల్లిపాల వలన తల్లికి బిడ్డకు ప్రేమానురాగాలు పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట వన్ టీచర్ చక్రపు సుమతి కొత్తపేట వన్ టీచర్ గోళ్ళ సీతారావమ్మ తల్లులు పాల్గొన్నారు.

## రాజయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త: సిపిఎం మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ సున్నం రాజయ్య ఆశయాలు సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం దమ్మపేటలో సున్నం రాజయ్య 4వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కమిటి సభ్యులు పిట్టల అర్జున్, దొడ్డ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ రాజయ్య తన జీవితం మొత్తం కష్టజీవులకు, కర్షకుల కోసం అంకితం చేశారని అన్నారు. అసెంబ్లీలో, ప్రజాపోరాటాలలో పేద ప్రజల కోసం అగ్రభాగాన ఉండి అనేక ఉద్యమాలు నడిపారని, ఏజెన్సీలో గిరిజన సమస్యలపై ప్రభుత్వాలను ఎదిరించి సమస్యలు పరిష్కరించారని పేర్కొన్నారు. రాజయ్య ఆశయాలను సాధించే దిశగా మరిన్ని పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు శ్రీనివాసరావు,, కొప్పుల శ్రీనివాసరావు, రాంప్రసాద్, అనిల్, వెంకటరమణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండిట్స్, పీఈటీ ఫోస్టులు అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి...



**కారేపలి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ శాకలో పనిచేస్తున్న పండిట్స్ పీఈటీ ఫోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అద్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డిఎన్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సింగరేణి మండల సభ్యత్వ నమోదులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లి, కేజీబీవీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ నాగమల్లేశ్వరరావు, డీఎస్ నాగేశ్వరరావులు మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పీఈటీ ఫోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిపడ్డ 4డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)లు పండింగ్‌లో ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డీఏలు ప్రకటించాలని కోరారు. రాష్ట్ర 2వ పీఆర్సీ అమలు చేయాలన్నారు. చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే క్లీయర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాద్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీలకు హెచ్‌ఎం పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, పండిట్స్ పీఈటీ ఫోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ ఫోస్టులు మంజూరు చేయాలని, సీఆర్టీల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రతి నెల 1వ తేదీన సీఆర్టీలకు కూడా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు కేవీ కృష్ణారావు, బి మంగీలాల్, ఉపాద్యక్షులు బి సూర్య, ఆర్ నాగలక్ష్మి, కోశాధికారి ఎం నాగేశ్వరరావు, మండల కార్యదర్శులు టి లకుపతి, ఎం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయ్‌కుమారి

**కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటర్ కోట సింహాచలం బదిలీపై వెళ్ళగా ఆయన స్దానంలో ఖమ్మం ఏఆర్‌ఎస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఎన్ విజయ్‌కుమారి బదిలీపై కారేపల్లి ప్రిన్సిపాల్‌గా గురువారం బాధ్యతలు చేపట్టారు. కళాశాల అభివృద్దికి నా వంతు కృషి చేస్తానని, విద్యార్ధి, విద్యార్థులను క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా విద్యాబోధనలో, క్రీడా రంగాలలో ముందంజలో ఉండేటట్లు ప్రయత్నం చేస్తానని శనివారం ఆమె పేర్కొన్నారు. కళాశాల మౌలిక సదుపాయాల కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తాను. మండల పరిధిలోని దాతల సహాయ సహాకారంతో కళాశాలకు మౌలిక సదుపాయాలను కల్పించేంఉదకు కృషి చేస్తాను. కళాశాల ఉపాధ్యాయ బృందం సహాయ సహాకారాలు, సూచనలతో కళాశాల అభివృద్దికి మా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

**కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడంతో ఎమ్మార్పీఎస్ నేతలు విజయోత్సవం చేసుకున్నారు. సింగరేణి మండలం మోట్లగూడెం గ్రామ పంచాయితీ చింతలపాడు గ్రామంలో శనివారం కిసాన్ కేత్ మండల కార్యదర్శి దూడ అర్జున్‌రావు నేతృత్వంలో సంబురాలు నిర్వహించారు. దండోరా ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ అద్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి గ్రామస్తులు, విద్యార్థులు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యావత్తు మాదిగ జాతి చిరకాల స్వప్నమైన విద్యా, ఉద్యోగం రాజకీయ ఆర్థిక రంగాలలో వెనుకబాటుకి లోనై 30సంవత్సరాల స్వప్నం నేటికి నెరవేరిందని, మాదిగ జాతి గర్వించదగిన రోజని అన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉప కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీల వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారని, కోట్లాది మంది దళితుల చిరకాల స్వప్నం నెరవేర్చిన ఘనుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షుడు కనకం ఉపేందర్, టీపీసీసీ వైరా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కనకం పవన్‌కళ్యాణ్, కనకం శేఖర్, కవిత, వరలక్ష్మి, దూడకుమారి, లక్ష్మి, సీతమ్మ, మరియమ్మ, కాంపాటి అనిల్‌కుమార్, బాలకృష్ణ, దూడ చిరంజీవి, వీరమల్లు, సంధ్య, సాయిలు, పెద్ద రాములు, తాటి రామారావు, నరేందర్, బ్రహ్మం, ప్రత్యుషా, పావని, వసుమతి, ధనమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రాజు భౌతికఖాయానికి ఘన నివాళులు

**కారేపల్లి, ఆగష్టె 3, ప్రభాతవార్త :**

సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నేత మండల పార్టీ మాజీ అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ జెండా సుదీర్ఘకాలం మోసి పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ నీ ముందుకు నడిపిన గొప్ప నాయకుడు పూనెం రాజు శనివారం అనారోగ్యం, వయోభారంతో మరణించినారు. ఈ విషయం తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు భౌతికఖాయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించారు. వివిధ పార్టీల మండల స్దాయి పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజా ప్రతినికధులు పెద్దఎత్తున చేరుకొని రాజుకి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, జిల్లా ట్రెడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ మనియర్, కిసాన్‌కేతు అద్యక్షులు సుధాకర్, సొసైటీ డైరెక్టర్ హీరాలాలన నాయక్, దేగాల ఉపేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు భీముడు నాయక్, సెట్రాం నాయక్, వీర్య నాయక్, భాగ్యనగర్ కాంగ్రెస్ నాయకులు బాబు నాయక్, చిమాలపాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సేవాదల్ అధ్యక్షులు భావ్‌సింగ్ నాయక్, తొగర శ్రీను పాల్గొన్నారు.

## సీపీఎస్ పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సామాగ్రి పంపిణీ

**సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, తదితర సామాగ్రిని నవ చైతన్య స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. అమెరికాలో న్యూజెర్సిలో నివాసం ఉంటున్న గాదె నర్సింహారెడ్డి, అరుణ దంపతుల కుమార్తె, అల్లుడు చాడా స్రవంతి నిఖిల్‌ల కుమార్తె చాడా తార పుట్టిన రోజు సందర్భంగా శనివారం పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, పరీక్ష ఫ్యాడ్‌లను అందజేయడం జరిగింది. తాను ఉ పాధ్యాయురాలు పని చేసిన పాఠశాల విద్యార్థుల నడుమ తన మనుమరాలి తొలి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్ రాణించాలని నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, కార్యదర్శి కిరణ్‌లు కోరారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రత్న రాజు, అంగన్‌వాడీ టీచర్ శకుంతల, సంస్థ డైరెక్టర్లు , కొల్లి పోగు సురేష్, గుడిపూడి సుధీర్, ఉపాధ్యాయులు రవీంధర్‌రెడ్డి, అనసూయ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రభుయేసు సన్మార్గంలో నడవాలి...




**కారేపల్లి, ఆగష్టె 3, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ ప్రభుయేసు సన్మార్గంలో నడవాలని ప్రకటన గ్రంథం పై పలు సూచనలు సలహాలను ఖచ్చితంగా పాటించాలని ప్రసంగీకులు అల్లూరి సతీష్, ఇంద్ర శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవస్దాపకులు మధుసూదన్‌రావు నిర్మించిన ప్రబు యేసు ప్రార్ధన మందిరంలో పాస్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో సేవకుల కూడిక నిర్వహించారు. ఈ కూడికలో హైదరాబాద్ ప్రముఖ ప్రసంగీకులు అల్లూరి సతీష్, ఇంద్ర పలు సూచనలు చేశారు. ప్రకటన గ్రంథంపై చక్కగా వివరించి సేవకులు ఏలాగా నడవాలి.. ఏలా ఈ భారతదేశంలో ఏ ప్రవర్తన కలిగి నడుచుకోవాలి, ప్రకటన గ్రంథం నుంచి కొన్ని సూచనలు, హెచ్చరికలు పాటించవల్సిన నియమాల గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, జాయింట్ సెక్రటరీ విలియం, కేరి, జాన్ ప్రకాష్, జయరాజు, జాషువా, గాడ్‌సన్, దానియేలు, జాన్‌పాల్, ప్రభురాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సింగరేణి వైద్య శిబిరాలు

**సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కోరిక మేరకు సింగరేణి సిఎండి బలరామ్ నాయక్ ఆదేశాలతో కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో కిష్టారంగ్రామంలో గత రెండు రోజులుగా నిర్వ హిం చిన ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా ముగిశాయి. వర్షాకాలం సీజన్ దృష్ట్యా గ్రామాల్లో సీజనల్ వ్యాధులైన మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ తదితర జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా కిష్టారం గ్రామంలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ప్రారంభించి ఈ వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడానికి గల ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. వైద్య పరీక్షల అనంతరం వారికి కావాల్సిన మందులను సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత మందులు సరఫరా



చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామాల్లోని 265 మంది హాజవరగా, సింగరేణి వైద్యులు డా. బి. నర్సింహారావు, డా. శిరీషలు పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం వెల్ఫేర్ అధికారి సందీప్, గ్రామ కార్యదర్శి రవి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు పాఠశాలను దత్తత తీసుకుంటాం - ఎన్ఆర్ఐ బృందం హామీ

**తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త**
బిల్లుపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను తానా అధ్యక్షులు కొడాలి నరేన్, తానా పూర్వ అధ్యక్షులు వేమన సతీష్, జక్కంపూడి రాములతో కూడిన ఎన్ఆర్ఐ బృందం శనివారం సందర్శించారు.కీ.శే. జక్కంపూడి కృష్ణమూర్తి - ప్రేమలత దంపతులు ప్రత్యేక శ్రద్ద వహించి, ప్రభు త్వ పాఠశాలను కార్పోరేట్ పాఠశలకు ధీటుగా



మలిచారని, పేద విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించారని వారి చేసినసేవలను కొనియాడారు. కృష్ణమూర్తి భౌతికంగా లేకపోయినా వారి ఆశయాలను తాము కొనసాగించేందుకు ఎన్ఆర్ఐ బృందం ముందుకు రావడం జరిగిందని, బిల్లుపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం పాఠశాలలను దత్తత తీసుకుంటున్నట్లుగా ఎన్ఆర్ఐ బృందం ప్రకటించింది. బిల్లుపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని జక్కంపూడి కృష్ణమూర్తి కుమారులు జక్కంపూడి కిశోర్, రాము, ఎన్ఆర్ఐ బృందం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాటానికి ఎప్పుడూ ప్రజల వెంటే ఉంటా...

**ఎంపిపి, జట్పిటిసి, ఎంపిటిసి సభ్యులను సన్మానించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర**

*కల్లూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త*

ప్రజాసేవకు పదవులే ముఖ్యం కాదు అని, ప్రజా సమస్యలపై పోరాటానికి ఎప్పుడూ ప్రజల వెంటే ఉంటానని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. కల్లూరు పట్టణంలోని ఇమేజ్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు అధ్యక్షతన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని జట్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలను పూల మాలలతో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర, ముఖ్య నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా వారు చేసిన సేవలను కొనియాడారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాలనేవి శాశ్వతం కావని, ప్రజలకు మనం చేసిన సేవలే ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా గుర్తుగా మిగిలిపోతాయన్నారు. ప్రజా సేవ చేయాలంటే పదవితో పనిలేదన్నారు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తామని, గత ఇప్పటి ప్రభుత్వాలకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పదవీ కాలం ముగిసిన కల్లూరు మండల జట్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులను ఘనంగా వీడ్కోలు గౌరవ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం





అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించిన వారు తన పదవి కాలంలో తన సహకారంతో మండల పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పదవీ విరమణ పొందిన వారు నిరంతరం ప్రజల కష్టాలలో, పనులలో పాలు పంచుకోవాలని అవసరమైతే తాను కూడా ప్రజా ఉద్యమాలు చేయడానికి వెనుకాడనన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసిలు కట్టా అజయ్‌కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, చెక్కిలాల మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, చిన్న కోరుకొండి, పోచవరం సొసైటి చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు కాటంనేని వెంకటేశ్వర రావు, బొప్పన రామారావు, దేవరపల్లి భాస్కర్‌రావు, మేకల కృష్ణ, పుసునూరి శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు సయ్యద్ అలీ, కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, రాచమళ్ళ నాగేశ్వరరావు, పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్, కట్టా ఆర్లప్ప, సీహెచ్. కిరణ్, అజ్మీరా జమలయ్య, రౌఫ్, బాణోత్ బాలు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, బొల్లం వెంకటేశ్వర్లు, బొల్లం కృష్ణ, వెంకన్న, బొగ్గుల రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రావి సూర్యనారాయణ, జక్కంపూడి కిషోర్, సింగిశల పద్మ ప్రసాద్, కస్తాల రాజేంద్ర ప్రసాద్, సరాబు వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, నామ రాధమ్మ, కుక్కా అంజారావు, చల్లగుండ్ల వెంకటేశ్వరరావు, మోదుగు సుబ్బారావు, వల్లభనేని శ్రీనివాసరావు, నండ్రు సురేష్, మోదుగు వీరయ్య, కావటి నరసయ్య, కువ్వారపు విజయరావు, వడ్లమూడి నాని, సన్మాన గ్రహీతలు, వైస్ ఎంపిపి బుర్రి భవాని, నరసింహారావు, ఉప్పు సుబ్బారావు, జినుగు శ్రీనివాసరావు, కంచపోగు చిట్టిబాబు, బొక్కా వెంకటేశ్వరరావు, మోర్తాల పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, బండి నరసింహారావు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేయాలి




*పెనుబల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెనుబల్లి మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను, బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, కోడిగుడ్డు ధరలకనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని, ఇప్పటికీ మధ్యాహ్న కార్మికులకు వేల రూపాయలు కిరాణా షాపుల్లో అప్పులు పెట్టారని, కిరాణా షాప్ యజమానులు ఇక సరుకులు ఇవ్వమని అంటున్నారని, ఇప్పటికే కార్మికురాళ్ళు పుస్తెలు బ్యాంకుల్లో పెట్టి వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి నడుపుతున్నారని, మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతుందని, ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కనికరించాలని, ప్రభుత్వం కలుగజేసుకుని ఇళ్ళు ఇచ్చే విధంగా చేయాలని, అనేక సందర్భాల్లో డీఈఓ, కలెక్టర్లకు సమర్పించిన వినతిపత్రాలైన గాని పరిష్కారం దొరకడం లేదని, దిక్కుతోచని మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి లక్ష్మి, చావాల నేలమ్మ, అన్నపూర్ణ, లక్ష్మి, రాధా, కాసిమ్మ, మాణిక్యమ్మ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

*కల్లూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త*



కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన ఇనపాల గురువేశ్వరరావుకు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ పొందుతూ ఉన్నత స్థాయి ఉద్యోగాలను సంపాదించడం పట్ల గ్రామ ప్రముఖులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందిన గ్రామీణ విద్యార్థులు







*కల్లూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందారు. కొర్లగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి చాట్ల హన్సిక్, పాయ్‌పూర్ గ్రామానికి చెందిన గుగులోత్ ఉత్తేజ్, కల్లూరు ప్రైవేట్ పాఠశాలకు చెందిన డి. అనుశ్రీ తదితర విద్యార్థులు క్రీడా పాఠశాలలో, నాలుగో తరగతిలో ఆదిలాబాద్, హకీంపేట క్రీడా పాఠశాలల్లో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన ప్రముఖులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు వీరిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# పిల్లలకు తల్లిపాలే శ్రేష్టం -అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీలు

## తల్లిపాల వారోత్సవాల్లో సిడిపివో కనకదుర్గ

*సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

బిడ్డ పుట్టగానే గంటలోపే తల్లి ముర్రు పట్టించడం వల్ల పిల్లలకు భవిష్యత్‌లో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్. కనకదుర్గ అన్నారు. తల్లిపాలలో ఔషద గుణాలు ఉండటం వల్లే ఆ పాలకు అంత ప్రాధాన్యత ఉందని, ముర్రు పాల విషయంలో తల్లులు నిర్లక్ష్యం చేయకుండా పిలల్లకు పట్టించాలని ఆమె తల్లులను కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ద్వారకాపురి కాలనీ, కాకర్లపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో సిడిపివో కనకదుర్గ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీని నిర్వహించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు 6 నెలల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతల సంరక్షణ గురించి మరియు తల్లిపాల పై అవగాహన, బిడ్డకు రెండు సంవత్సరాల వరకు ప్రతి తల్లి, కుటుంబ సభ్యులు



తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారం బిడ్డలకు, తల్లులకు అందించినప్పుడే బిడ్డ జీవిత కాలం ఎలాంటి అంటు రోగాలకు గురి కాకుండా ఉంటారని ఆమె వివరించారు. పిల్లల ఎదుగుదల, వారి ఆరోగ్యం గమనిస్తూ, ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలకు, బరువు తక్కువుగా ఉన్న పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం ఇవ్వాల్సిన అవసరం ఉందని సిడిపివో కనకదుర్గ వివరించారు. నీటిపారుదలశాఖ డిఈ వెంకటేశ్వరరావు తన కుమార్తెను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి

అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. 3 సంవత్సరాల నుండి పిల్లలు అంగన్‌వాడీ కేంద్రంలో ఉండాలని, అప్పుడే బిడ్డ మానసికంగా ఎదుగుదల బావుంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్ వైజర్లు రజని, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది



తల్లులు హాజరైన వారిలో ఉన్నారు.

### వ్యాధుల నుండి శిశువుని రక్షించేదే తల్లిపాలు: సూజత

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఆ పాల ద్వారా వివిధ రకాల వ్యాధుల నుండి పిల్లలను రక్షించేది తల్లిపాలేనని ఐసిడిఎస్ సత్తుపల్లి సెక్టార్ సూపర్ వైజర్ సుజాత అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని జీనుగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు.

తల్లిపాల యొక్క ప్రాధాన్యత, ఆ పాల వల్ల పిల్లలకు భవిష్యత్‌లో ఉపయోగాల గురించి సూజర్‌వైజర్ సుజాత తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం టీచర్ జక్కుల ఉషారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం .... పచ్చదనంపై అవగాహన

*సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనంపై మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళలకు శనివారం ఎంపిడివో నాగేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని అన్ని గ్రూప్‌లకు చెందిన మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా ఉంటూ ఆయా గ్రామాల్లో ఎవరికి వారు శ్రమదానం చేస్తూ రోడ్లు, ఇల్లు, కాలువలు పరిశుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గుర్తించి అట్టి ప్రదేశాలను శుభ్రం చేయాలని సూచించారు. జ్వరపీడిత ప్రాంతాల్లోని క్లీనింగ్, యాంటి లార్వా, ఫాగింగ్ వంటివి చేపట్టాలని, నీరు నిల్వ ఉన్న చోట దోమల వృద్ధి నిర్మూలించడానికి ఆయిల్ బాల్స్‌ను వదలాలని, గంభూషియా చేపటలను ట్యాంకులలో వదలాలని ప్రభుత్వ ట్యాంకులు మరియు స్థలాలను శుభ్రం చేయడం, డ్రై డే ఫ్రైడే లను నిర్వహించాలని ఎండిపిఓ నాగేశ్వరరావు సూచించారు. వన మహోత్సవం కింద గుర్తించిన ప్రదేశాల్లో మొక్కలు నాటి పూర్తి చేయాలని, పాఠశాలలో మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో హోంసేఫ్టీ ప్లాంటేషన్‌లు, అవెన్యూప్లాంటేషన్లు కింద మొక్కలు నాటాలని అదే విధంగా ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలు చొప్పున నాటాలని ఈ సందర్భంగా ఎంపిడివో నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాసరావు, డ్వాక్రా ఈవో రత్నకుమారి, ఏపీఎం సుబ్బారావు, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేంద్ర తదితరులతో పాటు వీవోఏలు హాజరైన వారిలో ఉన్నారు.

# రుణమాఫీకి రేషన్‌కార్డును లింక్ పెట్టడం విరమించుకోవాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

రుణమాఫీ పథకంకు రేషన్‌కార్డును లింక్ పెట్టడం సరైన పద్ధతి కాదని, ఆపద్ధతిని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేసారు. రేషన్‌కార్డు లేని వారికి రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. రుణమాఫీ పథకంలో ఉన్న లోపాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఇటీవల మృతి చెందిన సిపిఎం నాయకుడు చావా లెనిన్‌బాబు దశదిన కార్యక్రమంను పురస్కరించుకుని శనివారం మూటాపురం గ్రామం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన చావా లెనిన్‌బాబు సంతాపసభలో ఆయన పాల్గొని సిపిఎం పార్టీ పటిష్టత కోసం చావా లెనిన్‌బాబు చేసిన సేవలను ఆయన కొనియాడారు. అంతకు ముందు మృతుడు చావా లెనిన్ చిత్రపటం వద్ద



ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, విలేకరులతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఏడు నెలలు దాటినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికి అది పాక్షికంగానే అమలు జరిగిందని ఆయన చెప్పారు. రుణమాఫీ అమలులో లోపాలు జరుగుతున్నాయని రైతులు తన దృష్టికి తీసుకొస్తున్నారని ఆయన చెప్పారు. ఇటీవల మృతి చెందిన ఒక రైతు భార్య రుణమాఫీ విషయంలో తనకు జరుతున్న అన్యాయాన్ని చెప్పుకుని భాదపడిందని ఆయన చెప్పారు. ఇటీవల మృతి చెందిన వారి పై ఉన్న రుణాలు మాఫీ కావని బ్యాంక్ అధికారులు చెప్పడం వింతగాను, ఆశ్చర్యంగా ఉందని ఆయన చెప్పారు. మృతి చెందిన వారి పేరు మీద ఉన్న రుణాలను కూడా రద్దు చేసే విధంగా బ్యాంక్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలను ఇవ్వటానికి బ్యాంక్ అధికారులు వివిద సంతకాల పేరిట అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## స్వచ్ఛదనం-పచ్చదనాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు దాదాపు అయిదు రోజుల పాటు చేపట్టే స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంను విజయవంతం చేసేందుకు వివిద ప్రభుత్వశాఖల మండల స్ధాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనం ప్రోత్సహించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఆయన చెప్పారు. గ్రామాలలో ప్రతి రోజు పరిశుభ్రత చేపడుతూ, ఇంటి స్ధాయి నుంచి కమ్యునిటీ స్ధాయి వరకు మొక్కలు నాటాలని ఆయన చెప్పారు. ఆగస్టు 5వ తేదీ మొదటి రోజున గ్రామలలోని నాయకులు, స్వయం సహాయక సంఘాలు, యువకులు, వార్డు కమిటీలతో సమావేశం, ర్యాలీలు నిర్వహించాలని ఆయన చెప్పారు. ఇంటి స్ధాయిలో వేరుచేసిన చెత్తను సేకరించి కంపోస్టు ఎరువు తయారు చేయాలని ఆయన చెప్పారు. గ్రామాలలోని వీధులు, నివాస ప్రాంతాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రం చేయాలని ఆయన చెప్పారు. అన్ని ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి, స్ధానిక పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సనా, విద్యుత్‌శాఖ నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఏఇలు కే.రామారావు, నారాయణరావు, మండల పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరధ ఏఇలు, గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిద ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ర్యాలీ, ధర్నా



*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

దివ్యాంగుల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా తప్పుడు వ్యాఖ్యానాలు చేసిన ఐఎఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ టిడిజేఎసి చైర్మన్ పివి చలమయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు శనివారం నేలకొండపల్లి గ్రామం న ందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు వారు ధర్నా ఆంధోళన నిర్వహించారు. దివ్యాంగులకు ఐఎఎస్ అధికారిణి స్మితసబర్వాల్ క్షమాపణలు చెప్పకపోతే మండల కేంద్రంలో రిలేనిరాహర దీక్షలు, జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ వద్ద ఆమరణ నిరాహారదీక్షలు చేపడతామని టిడిజేఎసి చైర్మన్ పివి చలమయ్య తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిజేఎసి చైర్మన్ పివి చలమయ్యతో పాటు ఉపాధ్యక్షుడు బి.రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సభ్యులు రామారావు, జానయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లుచౌదరి, చందరరావు, నాగేశ్వరరావు, బాలయ్య, బ్రహ్మం, భాస్కరరావు, పాల్గొన్నారు.

## 5న జరిగే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

ఈ నెల 5వ తేదీన తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ శనివారం తెలిపారు. ప్రతి సోమవారం మండల స్ధాయిలో సమస్య ల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబ డుతుందని చెప్పారు. దీనికి మండల స్ధాయి అధికారులు తప్పక హాజరు కావాలని చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోజరిగేప్రజావాణిలోధరఖాస్తులు సమ ర్పించినట్లయితే వాటిని తక్షణమే పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిర్దావరి ఆలస్యం మధుసూదనరావు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఆర్‌వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల నందు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు ఇటీవల మూటాపురం గ్రామం నందు మృతి చెందిన సిపిఎం నాయకుడు చావా లెనిన్‌బాబు దశదిన కార్యక్రమంకు ఆయన హాజరై మృతుడు చావా లెనిన్‌బాబు చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరిరమేష్, వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, లక్కం



ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు, కొమ్మూరి నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఆరెకట్ల గురవయ్య, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, గుడిమళ్ళ మధు, ఆర్.బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో యువత వీరంగం...

## - అమ్మవారి ఆలయంలో చోరీ..?

*రుద్రంపూర్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

గంజాయి మత్తులో యువత చోరీలకు పాల్పడుతున్నారు. చేతిలో డబ్బులు లేకపోవడం, గంజాయి కోసం ఏం చేయాలో తెలియక చేతివాటం ప్రదర్శిస్తున్నారు అనడానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. రుద్రంపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణ దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఈ చోరీలో అమ్మవారి రెండు జతల వెండి కళ్లతో పాటు వెండి త్రిశూలం, రూ.20 వేలు నగదును ఎత్తుకెళ్లారు. శనివారం తెల్లవారుజామున ఇది చూసిన ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి సంఘటనా స్థలంలో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా అందులో రికార్డైన వీడియోను పరిశీలించగా స్థానిక యువకుడే గంజాయికి బానిసై ఇలాంటి చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నాడని తేల్చారు. ఈ విషయమై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లెనిన్ ఆశయాలు ముందుకు తీసుకుపోవాలి: తమ్మినేని

*నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

సిపిఎం నాయకుడు చావా లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. ఇటీవల మృతి చెందిన మూటాపురం గ్రామ సిపిఎం నాయకుడు చావా లెనిన్ సంస్మరణసభ శనివారం సిపిఎం నాయకుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. తొలుత స్వర్గీయ చావా లెనిన్ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణసభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టుల ఓట్లు, సీట్లు తగ్గినా అనేక రూపాలలో కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆశయాలు గెలుస్తూనే ఉన్నాయని ఆయన చెప్పారు. కమ్యూనిస్టులు రోజురోజుకు బలహీనపడుతున్నారని విమర్శలు చేసే వారు కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆశయాల గురించి తెలుసుకోవాలని ఆయన చెప్పారు.



ఎన్నికలలో గెలుపు ఓటములు కమ్యూనిస్టుల బలానికి కొలమానం కాదన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో కమ్యూనిస్టులకు అండగా ఉన్న గ్రామం మూటాపురం అని ఆయన చెప్పారు. సిద్ధాంతల కోసం ప్రాణాలు అర్పించిన వారిలో చావా లెనిన్ ఒకరని ఆయన చెప్పారు. చావా లెనిన్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, మన్నెపల్లి సుబ్బారావు, ఎర్ర శ్రీనివాసరావు, షేక్.బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, బెల్లం లక్ష్మీ, ఏలూరి రంగారావు, పెద్దిరాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ భీమా చేయించుకోవాలి...

**కామేపల్లి, :** ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాను ప్రతి ఒక్కరు చేసుకోవాలని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఉదయ్, పండితాపురం శాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ శనివారం కోరారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన పథకం కింద మండలంలోని సాతానిగూడెం గ్రామానికి చెందిన తల్లూరి వెంకటరత్నం గతంలో ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ ఏపీజీబీవీ పండితాపురం శాఖలో చేసుకున్నారు. అనారోగ్య కారణాల వలన ఆయన మృతి చెందడంతో అతని భార్య శాంతమ్మకురూ. 2లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును సాతానిగూడెం గ్రామంలో అందజేశారు. ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు కట్టుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ ద్వారా వ్యక్తితో పాటు కుటుంబ భద్రత ఉంటుందని అన్నారు. తమ బ్యాంక్ అందించే సేవలు, పంట రుణాల మాఫీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు ప్రకాష్, నవీన్, క్యాషియర్ ఉపేంద్రమ్మ, అటెండర్ రామనాగయ్యతో పాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి అనిల్, సత్తి వీరబాబు, బాబు, సెర్ప్ సిసిపెరుగు మల్లయ్య, గ్రామ దీపికలు, వెలుగు సిబ్బంది, మానుకొండ ఆనందరావు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

**రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలి**

**పెండింగ్‌లో ఉన్న 20లక్షల దరఖాస్తులను పరిష్కరించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**






**ఖమ్మం, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇందన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టర్ నుంచి భూపాల్‌పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ముందస్తుగా ఎల్ఆర్ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు.2020 నాటి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని,అదే విధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల అక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు.ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి దాదాపు 20లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి స్కూటిని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ,హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 2020 క్రింద 25లక్షల 70వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832 దరఖాస్తుల స్క్రూటీని చేసి 60వేల213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్ధీకరణ చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దాదాపు 20లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని ప్రారంభించాలని, 4 దశలలో ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవిన్యూఇన్‌స్పెక్టర్, నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్‌ఫర్‌గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్‌లైన్‌లో ఫిల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్‌లతో చెక్ చేసి 2లక్షల5వేల562 దరఖాస్తులను గుర్తించి, సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీని కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవిన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్‌స పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్, బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3నెలల వ్యవదిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.

ఎల్ఆర్ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్‌లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్ఆర్ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయన్నారు. ఎల్ఆర్ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తుల్లో నుంచి 1శాతం దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహాశీల్దార్‌కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హైద్రాబాద్ జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామ పంచాయితీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్ఆర్ఎస్ ప్రొసిడింగ్లు జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్ట్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్ఆర్ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియ సూచించి సమయంలోగా పూర్తి చేయుటకు ప్రణాళికబద్ధంగా కార్యచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సలో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవానికి ఏర్పాట్లు వేగవంతం చేయండి

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈ నెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన మహనీయుల విగ్రహాలను పరిశీలించి దానికి సంబంధించిన ఏర్పాట్లు వేగవంతం చేయా లని ఆదివాసీ కమిటీ సభ్యులకు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజ్ సూచించారు. శనివారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశాలనుసారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి నియమించిన గిరిజన ఆదివాసీ ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను విజయవంతం చేయడానికి ఏర్పాట్లకు సంబంధించిన సన్నాహక కార్యక్రమాన్ని ప్రారంభించి, భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు, మల్లుదొర, గంటల దొర, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురంభీం, రాణి, దుర్గాదేవి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ సంవత్సరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం తరుపున గిరిజన సంక్షేమ శాఖ



స్పెషల్ సెక్రటరి ఆదేశానుసారం ఘనంగా నిర్వహించడానికి తగినన్ని ఏర్పాట్లు కొరకు ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా మహనీయుల విగ్రహాలను పరిశీలించామని, వాటిని పూర్తిస్థాయిలో పెయింటింగ్, ఫ్లాట్ఫామ్స్ కూడా నిర్మిస్తామని, అందుకు కమిటీ సభ్యులు అన్ని వివరాలు పొందుపరిచి నివేదికలు అందజేయాలని అన్నారు. ఆదివాసీ కమిటీ సభ్యుల సూచనల ప్రకారం ఈ కార్యక్రమాలు జరుగుతాయని, అందుకు సంబంధించిన జాబితా తయారు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, పూనెం కృష్ణ, ముర్ల రమేష్ పాల్గొన్నారు.
















# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి






## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ డిమాండ్

*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం కామేపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కిన్నెర రామచంద్రయ్య అధ్యక్షతనశనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని, అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, సన్న బియ్యం అందించాలని, జర్న లిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని, కౌలు రైతులకు ఎకరాలనికి 15 వేల రూపాయలు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, నెలవారి పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులు సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, బెల్టు షాపులు రద్దు చేయాలని, బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి బిడ్డకు ఆర్థిక సహాయం అందించాలని, కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలని, చట్టం అమలు కోసం అన్ని స్థాయిలో అధికారులు వ్యవసాయ కూలీలతో కార్మికుల ప్రతినిధులతో చట్టబద్ధ కమిటీలు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనిలో సంవత్సరానికి రూ.200 రోజులు పని కల్పిస్తూ రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో ఇతర కారణాలతో మరణించిన, గాయపడిన కూలీలకు ఎగ్రేషియా 10 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, సిఐటీయు మండల కార్యదర్శి నరాటి నాగేశ్వరావు, సకినాల శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి ఎన్వీ రాకేష్, సిపిఐ నాయకులు సతాకోటి సత్య నారాయణ, ప్రభాకర్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్ష్యులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, హుసేన్, బిఆర్ఎస్ మండల నాయకులు కొనకంచి శంకర్ రావు, గిరిజన మోర్చా రాష్ట్ర నేత భూక్యా శ్రీనివాస్, మంగిలాల్, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బదిలీలు

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు3 - ప్రభాతవార్త:**

సింగరేణిలోని పలు విభాగాల్లో అధికారుల బదిలీలు పెద్దఎత్తున జరిగాయి. శనివారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని, బదిలి చేసిన ఉద్యోగులు రిలీవ్, జాయినింగ్‌లకు సంబందిత అధికారుల వద్ద రిపోర్టు చేయాలన్నారు.

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| బి.కర్ణ డీజీఎం(ఫారెస్టు) | ఆర్‌జీ3,భూపాలపల్లి | జనరల్ మేనేజర్(జీఎం) ఎంఎంఆర్ |
| ఏబీ హరినారాయణ డీజీఎం(ఫారెస్టు) | కొత్తగూడెం, ఇల్లెందు | జీఎం ఆర్‌జీ1 |
| ఆర్‌బీ.డేవిడ్ అభిలాష్ మేనేజర్(ఫారెస్టు) | ఆర్‌జీ1, ఆర్‌జీ2 | కార్పొరేట్, మణుగూరు |
| బి.చంద్రమణి మేనేజర్(ఫారెస్టు) | ఎస్‌టీపీపీ | ఎస్‌టీటీపీ,శ్రీరాంపూర్ |
| ఆర్‌వీ.రమణారెడ్డి మేనేజర్(ఫారెస్టు) | మందమర్రి, శ్రీరాంపూర్ | కొత్తగూడెం, ఇల్లెందు |
| బి.కల్యాణ్ ఫారెస్టు ఆఫీసర్ | కార్పొరేట్, మణుగూరు | ఆర్‌జీ3 |
| నవీన్ కుమార్ ఫారెస్టు ఆఫీసర్ | బెల్లంపల్లి | ఆర్‌జీ2 |

--------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| బి.సీతారామం | ఏరియా ఈఅండ్‌ఎం ఇంజినీరు, ఏపీఏ | జీఎం(ఈఅండ్‌ఎం) ట్రాన్స్‌పోర్టు, కార్పొరేట్ |
| ఎన్‌వీ.రాజశేఖర్‌రావు | మార్కెటింగ్ అండ్ మూవ్‌మెంట్, హైదరాబాద్ | జీఎం(ఈఅండ్‌ఎం) ఎస్‌టీపీపీ |
| జే.నాగరాజు | ఏరియా ఈఅండ్‌ఎం ఇంజినీరు, ఎంఎంఆర్, | ఎండీ.ఏపీహెచ్‌ఎంఈఎల్, విజయవాడ |

------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| గుబ్బల వెంకటేశ్వరరావు డీవైఎస్‌ఎస్‌ఓ | కేఎస్‌పీటీ, ఎంఎంఆర్, | ఓబైఓ ఏరియా సర్వేఆఫీసర్, ఎంఎంఆర్ |
| అయ్యగారి కోటేశ్వరరావు డీవైఎస్‌ఎస్‌ఓ | జీడీకే7 ఎల్‌ఈపీ, ఆర్‌జీ2 | కేటీకేఎల్‌డబ్ల్యూ, బీహెచ్‌పీఎల్ |

----------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| ఆర్.కుమారస్వామి డీవైజీఎం(ఎస్టేట్స్) | ఎస్టేట్స్ డిపార్టుమెంట్, బీహెచ్‌పీఎల్, | ఎస్టేట్స్ డిపార్టుమెంట్, ఆర్‌జీ1 |
| కే.స్వప్న సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ | ఎస్టేట్స్ డిపార్టుమెంట్ ఎస్‌ఆర్‌పీ. | ఎస్టేట్స్ డిపార్టుమెంట్, ఎంఎంఆర్. |

--------------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| డా. ఎం.ఉషా అడిషినల్ సీఎంవో (స్పెషలిస్టు) | ఏరియా హాస్పిటల్, ఆర్‌కేపీ, ఎంఎంఆర్, | మెయిన్ హాస్పిటల్ కేజీఎం, కార్పొరేట్ |

- ప్రసన్నకుమార్ డీవై.సీఎంవో (స్పెషలిస్టు)కు ఏరియా హాస్పిటల్ ఆర్‌కేపీ. ఎంఎంఆర్‌కు, పరిపాలన విధులను కేటాయించారు.

----------------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| ఎస్.శ్రీనివాస్, సూపరింటెండెంట్, జియాలజిస్టు | ఎక్స్‌ప్లోరేషన్, శ్రీరాంపూర్, | ఆర్అండ్ కార్పొరేట్ |
| ఏ.పెద్దరాజు డీవై.సూపరింటెండెంట్, జియాలజిస్టు | ఎక్స్‌ప్లోరేషన్, కార్పొరేట్ | ఎక్స్‌ప్లోరేషన్, ఆర్‌జీ1 |
| డి.శ్రీనివాస్ డీవై.సూపరింటెండెంట్, జియాలజిస్టు. | ఎక్స్‌ప్లోరేషన్ ఆర్‌జీ1, | ప్రాజెక్టు, ప్లానింగ్ కార్పొరేట్ |
| ఏ.హరిప్రసాద్ సీనియర్.జియాలజిస్టు | ఆర్అండ్‌డీ, కార్పొరేట్ | ఎక్స్‌ప్లోరేషన్, ఆర్‌జీ1 |
| కేవీ.రాజేశ్వరరావు సీనియర్ జియాలజిస్టు | ఆర్అండ్‌డీ. కార్పొరేట్ | ఎక్స్‌ప్లోరేషన్,ఆర్‌జీ1 |
| బి.వెంకన్న డీవై.సూపరింటెండెంట్ హైడ్రాలజిస్టు | ఎక్స్‌ప్లోరేషన్ ఆర్‌జీ1 | జీఎం(ఎక్స్‌ప్లోరేషన్) కార్పొరేట్ |
| ఆర్.రమేశ్ డీవై.సూపరింటెండెంట్, హైడ్రాలజిస్టు | ఎక్స్‌ప్లోరేషన్, కార్పొరేట్ | ఎక్స్‌ప్లోరేషన్ ఆర్‌జీ1 |
| సుమన్.వి డీవై సూపరింటెండెంట్, జీయోఫీజిక్స్ | ఎక్స్‌ప్లోరేషన్ ఆర్‌జీ1 | జీఎం(ఎక్స్‌ప్లోరేషన్)కార్పొరేట్ |

---------------------------------------------

| ఉద్యోగిహోదా | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| జీవీ.రామారావు డీజీఎం(ఎఫ్అండ్‌ఏ) | ఎఫ్అండ్‌ఏ, బీపీఏ | ఎఫ్అండ్‌ఏ, నైనీఏరియా |
| మోహన్‌రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ | ఎఫ్అండ్‌ఏ, కార్పొరేట్ | ఎంపీ.కార్పొరేట్ |
| రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ | ఎంపీ.కార్పొరేట్ | ఎఫ్అండ్‌ఏ, బీపీఏ |
| ఎన్. యోనకాంతరావు డీవై.పీఎం | సూపర్‌బజార్, కార్పొరేట్ | ఎడ్యుకేషన్ సోసైటీ.కార్పొరేట్ |
| గడ్డం శ్రావన్‌కుమార్ డీవై.పీఎం | ఎఫ్అండ్‌ఏ, ఆర్‌జీ3 | ఇంటర్నల్ ఆడిట్, ఆర్‌జీ రీజియన్ |
| ఎన్.ప్రవీణ్‌కుమార్, డీవైపీఎం | ఇంటర్నల్ ఆడిట్, కార్పొరేట్ | ఎఫ్అండ్‌ఏ, కార్పొరేట్ |
| బి.వీ.చలపతిరావు, డీవైపీఎం | విజిలెన్స్ కార్పొరేట్ | ఇంటర్నల్ ఆడిట్, కార్పొరేట్ |
| డీ.చిన్న ప్రసాద్, డీవైపీఎం | ఎఫ్అండ్‌ఏ,ఇల్లెందు | సూపర్‌బజార్, కార్పొరేట్ |
| చిలక రమేశ్, డీవై ఎఫ్‌ఎం | ఎఫ్అండ్‌ఏ,ఎంఎంఆర్ | ఎఫ్అండ్‌ఏ, కార్పొరేట్ |
| ముచ్చా రమేశ్ డీవై ఎఫ్‌ఎం | ఇంటర్నల్ ఆడిట్, కేజీఎం రీజియన్ | ఎఫ్అండ్‌ఏ, కేజీఎం |
| వి.సందీప్ సీనియర్.అకౌంట్స్ ఆఫీసర్ | ఎఫ్అండ్‌ఏ ఇల్లెందు | ఎఫ్అండ్‌ఏ, కార్పొరేట్ |
| కొమ్ము మురళి సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | ఎఫ్అండ్‌ఏ, ఆర్‌జీ3 | ఎఫ్అండ్‌ఏ, ఇల్లెందు |
| సీహెచ్.మౌనిక సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | ఎఫ్అండ్‌ఏ, బీహెచ్‌పీఎల్ | ఎస్‌ఏపీ,హెచ్‌ఆర్.కార్పొరేట్ |
| జి.సురేశ్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | సీపీపీ, కార్పొరేట్, | ఎఫ్అండ్‌ఏ, కార్పొరేట్ |
| ఏ.నాగేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ | ఎస్‌ఏపీ హెచ్‌ఆర్.కార్పొరేట్ | సోలార్ ఎనర్జీ విభాగం, కార్పొరేట్ |
| డి.రమేశ్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | ఎస్‌ఏపీ, హెచ్‌ఆర్.కార్పొరేట్ | సోలార్ ఎనర్జీ విభాగం కార్పొరేట్ |
| పి.భావన జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | ఎఫ్అండ్‌ఏ, ఎస్‌ఆర్‌పీ, | సీపీపీ కార్పొరేట్ |



## పదవి విరమణ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలకు సన్మానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మల పదవి కాలం పూర్తి అవ్వడంతో దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ కార్యాలయం తరుపున వారితో పాటు పలువురు ఎంపీటీసీలను శనివారం సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీడీవో మాట్లాడుతూ ... అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో దుమ్ముగూడెం మండల అభివృద్ధికి ఎంపీపీ, జడ్పీటీసీ, పలువురు ఎంపీటీసీల సహాయ సహాకారాలు ఎంతో ఉన్నాయని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో దుమ్ముగూడెం మండలం అవార్డులను సైతం తీసుకోగలిగామని ఆయన తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ .. పదవిలో ఉన్నా, లేకపోయినా ప్రజా సేవలో పాల్గొని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ప్రజాక్షేత్రంలో మంచిపేరును సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**-ఆదివాసీ ఐక్యకార్యాచరణ ఆధ్వర్యంలో సన్మానం**

పదవి విరమణ చేస్తున్న దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, పలువురు ఎంపీటీలను ఆదివాసీ ఐక్యకార్యాచరణ కమిటీ తరుపున సన్మానించారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఎంపీపీగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రేసులక్ష్మిని అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు శాలువాతో ఎంపీపీ, ఎంటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్‌రావు, బొర్రం వీరభద్రం, కుంజా శ్రీనివాసరావు, సరియం కోటేశ్వరరావు, కణితి రాముడు, సోయం కామరాజు, తెల్లం హరికృష్ణ, వర్స ముద్దరాజు, సోందె మల్లుదొర, రామకృష్ణ, సోడి చంటి, కుర్సం రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో**

పదవి విరమణ చేస్తున్న దుమ్ముగూడెం ఎంపీపీ, రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ఎంపీటీసీలకు దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు పదవి విరమణ వీడ్కోలు సందర్భంగా ప్రజాప్రతినిధులను శాలువాతో సన్మానించారు. వారు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఎంపీవోగా దుమ్ముగూడెం మండలంలో ఐదు సంవత్సరాలుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న జీ.ముత్యాలరావును కూడా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత,



సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.